వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 26, అక్టోబర్ 2024
16 పేజీలు

## మానసిక ఉల్లాసానికి గేమ్‌జోన్ దోహదం



9లో.. మంత్రి కొండా సురేఖ

# మానుకోట కాంగ్రెస్‌లో ముసలం



**మహబూబాబాద్,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా కాంగ్రెస్ నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతో కుమ్ములాటలు, విభేదాలతో కాంగ్రెస్ నేతలు రోడ్డెక్కుతున్నారు. మానుకోట జిల్లా కాంగ్రెస్‌లో వర్గవిభేదాల కారణంగా ముసలం ఏర్పడింది. గతంలోనే కాంగ్రెస్ పార్టీ వర్గపోరుతో సతమతం అవుతున్న వేళ అందరు కలసికట్టుగా జిల్లాను గెలిపించుకుని పట్టుమని పది నెలలు కాకముందే కుమ్ములాటలతో కుతకుతలాడుతుంది.

2 లో..



- వర్గపోరుతో తలెత్తిన విభేదాలు
- స్వంతపార్టీ వారితోనే కుమ్ములాటలు
- ఇందిరమ్మ కమిటీల్లో ఒక వర్గం కాంగ్రెస్ నాయకులే
- ఆధిపత్య పోరులో మానుకోట కాంగ్రెస్ నాయకులు



## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి
- అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)



**ములుగు, ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ వద్ద రామాలయం చుట్టూ 5 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో నిర్మించిన కాంపౌండ్ గోడను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి సీతక్క ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మాడల్ స్కూల్ ను మంత్రి ధనసరి అనసూయ సీతక్క సందర్శించారు.

2లో..

## అటవీ సిబ్బందిపై పోడుదారుల దాడి..!

2 లో..



- బేస్ క్యాంపు సిబ్బందికి గాయాలు
- వివరాలు వెల్లడించిన రెంజ్ అధికారి

**భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త:** భూపాలపల్లి మండలంలోని ఆముదాలపల్లి, పెద్దాపూర్ గ్రామాల మధ్యలో అటవీ భూములను పోడు కోసం మూడు ట్రాక్టర్లతో చదను చేస్తున్న పనులను అడ్డుకనేందుకు వెళ్లిన అడవి సిబ్బంది ఒకరిపై పోడుదారులు దాడికి పాల్పడిన ఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. పోడుదారులు కర్రలతో దాడి చేయగా చెల్పూర్ అటవీ రేంజి పరిధిలోని బేస్కాంప్ సిబ్బంది జె.సురేష్ తలకు బలమైన గాయం తగలడంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## జంతువుల గణన నిర్వహణకు సమగ్ర సమాచారాన్ని ఇవ్వాలి..



- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- పశుగణన గోడప్రతుల ఆవిష్కరణ

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**
పశు మరియు ఇతర జంతువుల గణన నిర్వహణకు వచ్చే సిబ్బదికి సమగ్ర సమాచారాన్ని ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో పశుగణన గోడ పత్రికను ఆవిష్కరించి 21న అఖిల భారత పశు, ఇతర జంతువుల గణన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అఖిల భారత పశుగణన ముఖ్య ఉద్దేశ్యం మేత, పాలు, పాల ఉత్పత్తుల నాణ్యతతో పాటు స్వయం ఉపాధి కోసం పాల ఉత్పత్తి సంఘాలను ప్రోత్సహించడం, పశువుల అభివృద్ధికి ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

16లో..

# మానుకోట కాంగ్రెస్‌లో ముసలం

మొదటిపేజీ తరువాయి

**మార్కెట్ కమిటీల్లో రచ్చ:**

ఇటీవల కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకం స్థానిక ప్రజాప్రతినిధి ప్రతిపాదనలు కాదని షాడో ముఖ్యమంత్రి అనుచరులకే పట్టంకట్టారు. దీంతో పంచాయతీ హైద్రాబాద్‌కు చేరగా అధిష్టానం దిద్దుబాటు చర్యలతో వివాదం సద్దుమణిగిందని విశ్వసనీయ సమాచారం. అదేవిధంగా మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకంలో వర్గపోరుతో సందిగ్ధంలో ఉంది. కాగా వైస్ చైర్మన్ పదవిపై రెండు సంపన్న కులాల వ్యాపారవేత్తల మధ్య పోరుసాగుతుంది.

**కాంగ్రెస్‌లో వర్గవిభేదాలు:**

జిల్లాలోని కాంగ్రెస్ నాయకుల్లో వర్గవిబేదాలు తారాస్థాయికి చేరాయి. ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అదునుగా చూస్తున్న క్రమంలో కాంగ్రెస్ వర్గవిభేదాలు రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు కలిసొచ్చే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక సామాజిక వర్గం పెత్తనం చెలాయించింది. దీంతో విసిగిపోయిన జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. అయినప్పటికీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో వర్గం పెత్తనం చెలాయిస్తుంది.

**ఇందిరమ్మ కమిటీల్లో వివాదం:**

అగ్నికి ఆజ్యం పోసినట్లు ఇందిరమ్మ కమిటీలు మరింత గొడవలకు దారితీశాయి. ఇటీవల జరిగిన నెల్లికుదురు మండలం ఇందిరమ్మ కమిటీల పంచాయతీ జిల్లాలోని అన్ని మండలాలకు వ్యాపించాయి. ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ పార్టీలో ఒక వర్గానికి చెందిన వారినే కమిటీల్లోకి తీసుకుంటున్నారని మరో వర్గం వారు రోడ్డెక్కారు. డోర్నకల్ నియోజకవర్గంలో చాపకింద నీరులా ఉన్నా మానుకోటలో మాత్రం వీదుల్లోకెక్కి స్థానిక నేతలను దుయ్యబడుతున్నారు.

దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయోమయంలో పడుతున్నారు. గత పది సంవత్సరాలుగా అధికారం కోసం ఎదురుచూసిన కాంగ్రెస్ నాయకులు తీరా అవకాశం వచ్చాక సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని రాజకీయ విశ్లేషకులు విమర్శిస్తున్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పాఠశాలలో విద్యార్ధులకు అందుకున్న విద్యను గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్ధులకు కుర్చీలు, టేబుల్స్, ఫర్నీచర్ సరిపడలేవని, పిల్లలు ఆటలు, ఆడుకోవడానికి గ్రౌండ్ లెవలింగ్, కాంపౌండ్ వాల్ లేదని ప్రిన్సిపాల్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రైవేటు రంగానికి ధీటుగా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని ఆమె తెలిపారు. ఉపాధ్యాయులు ఓపికగా విద్యార్ధులకు అర్ధమయ్యే విధంగా విద్యను బోధించాలని సూచించారు. జిల్లాలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం పేద వాడి గురించి కనీస ఆలోచన చేయలేదని విమర్శించాడు. ఎన్ని ఆర్ధిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి సంక్షేమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నించినా ఏదీ ఆగదని పేదవాడి కన్నీరు తుడవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్ధినీ విద్యార్ధులు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో గవర్నర్ పర్యటన విజయవంతం

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ భద్రాచలం పర్యటన శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు సమీక్షించారు. గురువారం సాయంత్రం బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో ఐటీసీ గెస్ట్‌హైస్‌కు చేరుకున్న గవర్నర్ రాత్రి అక్కడే బస చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఐటీసీ గెస్ట్ నుంచి భద్రాచలం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి బయలుదేరే ముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. భారీ భద్రత బందోబస్తు నడుమ దేవస్థానానికి చేరుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న గవర్నర్ భద్రాద్రి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అర్చకస్వాములు గవర్నర్ తలకు వరివట్టెం కట్టి వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. ముందుగా దేవస్థానంలోని బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాద్రి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలోకి చేరుకుని శ్రీస్వామి మూలవరులను దర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు శాలువాతో సత్కరించి వేదాశీర్వచనం అందజేశారు. అదేవిధంగా దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి శ్రీస్వామి వారి మెమోంటోను బహూకరించారు. స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ వెంట మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు బలరాంనాయక్, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావులు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు అదికారి బీ.రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ఆర్డీవో దామోదర్‌లు ఉన్నారు.



**–తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా వార్డులను ప్రారంభించిన గవర్నర్**

మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలలోని చిన్నారుల నుంచి మొదలుకుని పెద్దవారి వరకు సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధిని అరికట్టుటకు అన్ని చర్యలు చేపడుతామని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హామీ ఇచ్చారు. శుక్రవారం పట్టణంలో మార్కెట్ సెంటర్ వద్ద రూ.46లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 20 పడకల తలసేమియా, సికిల్స్ ఎల్ ఎనీమియా వార్డును మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రటరి టూ గవర్నర్ వెంకటేష్, జాయింట్ సెక్రటరిటూ గవర్నర్ భవాని శంకర్, సీఎస్ కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. తలసేమియా, ఎనీమియా వార్డును ఆయన ప్రారంభించారు. తలసేమియా, ఎనీమియా వార్డును ప్రారంభించడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు పలువురు అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ .. గిరిజన ప్రాంతంలో వైద్య సేవలను అభివృద్ధి పరుచుటకు భద్రాచలం ఏరియా ఆసుపత్రిని కేంద్రం నిధుల నుంచి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి పరుచుటకు కేంద్రం నిధులు నుంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి పరుచుటకు ప్రతిపాదనలు పంపడం పట్ల ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం వార్డులను పరిశీలించి 21 సంవత్సరాల నుంచి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వెంట రామమ్మ, ప్రవర్ష, ఇందు, సంపత్, కార్తికేయ నెలకు ఒకసారి రక్తం ఎక్కించుకుంటూ జీవితం కాపాడుకుంటున్న వారిని పరామర్శించి నూతన దుస్తులను బహూకరించారు. తదుపరి రక్తనిధి కేంద్రంను సందదర్శించి తలసేమియా, సికిల్‌సెల్ అనీమియా వ్యాధి నిర్ధారణ పరికరాలు అందజేస్తున్న ఐఆర్‌సీపీఎస్‌పీడీ వారిని అభినందించారు. తలసేమియా, సికిల్‌సెల్ అనీమియా వ్యాధిగ్రస్తులకు వైద్య సదుపాయాలు మెరుగుపరుస్తామని ఆరోగ్యశ్రీ పథకంలో నమోదు చేయడానికి అర్హత పొందినందున తప్పనిసరిగా మారుమూల ప్రాంత గిరిజన కుటుంబాలలో సికిల్‌సెల్ అనీమీయా వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. 2022 సంవత్సరం ఏప్రిల్ 11న కేంద్రాన్ని సందర్శించి తలసేమియా, సికిల్‌సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. 2022 సంవత్సరం ఏప్రిల్ 11న గత గవర్నర్ తమిళసైసౌందరరాజన్ తెలంగాణ రాష్ట్ర గిరిజన అభివృద్ధి కొరకు వార్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ సహకారంతో పూర్తి చేసిన భవనాన్ని గిరిజనుల సౌలభ్యం కొరకు తన చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు, ఐటిడిఏ ప్రాజెక్టు అదికారి బీ.రాహుల్, ఐఆర్‌సీఎస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్. కాంతారావు, సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఈ హరీష్, ఏఈ శ్రీనివాస్, ఐఆర్‌సీఎస్ సంస్థ సభ్యులు రాములు, సూర్యనారాయణ, భాను ప్రసాద్, రాజారెడ్డి, కామేశ్వరరావు, పాకాల దుర్గాప్రసాద్, ఎం.వీ.ఐ.పుల్లయ్య, అబ్రహం, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

**–భారీ బందోబస్తు నడుమ సాగిన గవర్నర్ పర్యటన**

శుక్రవారం భద్రాచలంలో గవర్నర్ పర్యటన భారీ బందోబస్తు నడుమ సాగింది. భద్రాచలం సరిహద్దు ప్రాంతాన్ని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు కావడంతో గత మూడు రోజుల నుంచే భద్రాచలం సరిహద్దుల్లో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ఆపి ఆరా తీశారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అనునిత్యం పర్యవేక్షించారు. గవర్నర్ పర్యటించే రహదారుల వెంబడి పోలీసు సిబ్బందిని నియమించారు. పర్యటనకు ముందుగా ట్రయన్ రన్‌ను సైతం నిర్వహించారు. గవర్నర్ పర్యటన విజయవంతం కావడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# అటవీ సిబ్బందిపై పోడుదారుల దాడి..!






మొదటిపేజీ తరువాయి



చెల్పూర్ ఇంచార్జ్ అడవి రేంజ్ అధికారి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రాత్రిపూట మూడు డోజర్ ట్రక్టర్లతో ఆముదాల పల్లి పెద్దాపూర్ గ్రామాల మధ్యలో అటవీ భూములను పోడు కోసం చదను పనులు చేస్తున్నట్లు తమకు సమాచారం అందించి దీంతో వెంటనే భూపాలపల్లి చిలుకూరు అడివి రేంజర్ సిబ్బంది కలిసి పోడుదారులు చదను చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పనులు అడ్డుకుంటున్న క్రమంలోనే..డాక్టర్లు తీసుకొని వారు తప్పించుకునేందుకు ప్రయత్నం చేయడంతో అటవీ సిబ్బంది మొదటగా రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు మూడో ట్రాక్టర్ కొంత దూరంలో ఉండడంలో ఆ వాహనాన్ని తీసుకురావడానికి వెళ్లిన బేస్ క్యాంప్ సిబ్బంది జె.సురేష్‌పై ఒకరు కర్రతో దాడి చేయగా తలకు బలమైన గాయం ఏర్పడింది. ఈ క్రమంలో మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి వాటిని భూపాలపల్లి రేంజ్ కార్యాలయానికి తీసుకొచ్చారు. గాయాలకు గురైన బేస్కాం సిబ్బందిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దాడికి పాల్పడిన మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన నాంపెల్లి సంపత్, అజ్మీర మంజు నాయక్, భూక్య శ్రీను, పాగ సమ్మయ్య, తోట సంతోష్‌లపై కేసు నమోదు చేసినట్లు రేంజ్ అధికారి నరేష్ తెలిపారు.

## ఘనంగా బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవ వేడుకలు

కార్పొరేషన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

బోడెపూడి రాజా పుట్టినరోజుతో పాటు బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా పిల్లల కోసం 100 మందితో రక్తదానం శిభిరం, 3000 మందికి అన్నదాన కార్యక్రమం ఖమ్మం పాత బస్టాండ్ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిధిగా ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్, ఖమ్మం ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండి ముస్తఫా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకుడు రామ్‌రెడ్డి బోడెపూడి రాజా మిత్రబృందం పాల్గొని సరదాగా బోడెపూడి రాజా డాన్స్ కూడా చేసి ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## యస్‌బిఐటిలో ముగిసిన ఐదు రోజుల కమ్యూనికేషన్ సాఫ్ట్ స్కిల్స్‌శిక్షణలు

ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

ఉద్యోగ సాధనలో విద్యతో పాటు కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యమని యస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్ధులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్‌పై పటు సాధించాలని తద్వారా అత్యధిక ప్లేస్‌మెంట్స్ పొందగలరని వారు తెలిపారు. గత ఐదు రోజులుగా విద్యార్ధులకు ఎఫెక్టీవ్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు. గ్రూప్ డిస్కషన్స్ రీడింగ్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్‌సెల్ఫ్ ఇంట్రోడక్షన్ ఇంటర్వ్యూస్కిల్స్‌పై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. బహుళజాతి కంపెనీలలో క్లైంట్స్‌తో సంభాషించుటలో భావవ్యక్తీకరణ కీలకమని వారు తెలిపారు. వివిధ బహుళజాతి కంపెనీ ఉద్యోగులకు శిక్షణను ఇచ్చిన అనుభవం కలిగిన ట్రైనర్ ఆతోషిరాయ్ ద్వారా తమ విద్యార్ధులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ కల్పించాలమని, తద్వారా తమ విద్యార్ధులలోని ఇన్ఫిరియారటీని తగ్గించగలిగామని కళాశాల ప్రిన్సిపల్ డా.రాజ్‌కుమార్ తెలిపారు. గ్రూప్‌గా ఉన్నప్పుడు అందరిలో తమ భావాని వ్యక్తీకరించడం, స్టేజ్ ఫియర్‌ని ఎదుర్కోవడం వంటి కీలక అంశాలపై విద్యార్ధులచే ప్రెజెంటేషన్ ఇప్పించామని వారు తెలిపారు. అనంతరం ట్రైనర్ ఆతోషిరాయ్‌ను వారు సన్మానించి అభినందించారు.

# డెంగ్యూ జ్వరంతో సిపిఐ నర్సంపేట మండల సమితి సభ్యుడు మృతి

నర్సంపేట,అక్టోబర్ 25, ప్రభాతవార్త

డెంగ్యూ జ్వరంతో సిపిఐ నర్సంపేట మండల సమితి సభ్యులు మెంద్రరాతి రవి కుటుంబానికి అండగా ఉంటుదని తక్కల్లపల్లి శ్రీనివాసరావు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నర్సంపేట మాదన్నపేట రోడ్ సిపిఐ కాలనీవాసి మెంద్రరాతి రవి డెంగ్యూ వ్యాధితో గురువారం ఎంజీఎం ఆసుపత్రిలో మరణించారు. వారి కుటుంబాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి కమ్యూనిస్టు పార్టీలో చురువైన కార్యకర్తగా యువజన సమాఖ్య నాయకుడిగా నర్సంపేట



ప్రాంతంలో పార్టీ అభివృద్ధి కోసం అశేష కృషి చేసిన నాయకుల్లో ఒక్కడు నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్ని సమస్యలు ఎదురైనా నిర్భంగా నిలబడి పేద ప్రజల కోసం జరిగే ఉద్యమాలలో దోపిడి పాలవర్గాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ పార్టీ నాయకునిగా ఎదిగిన రవి లాంటి నిస్వార్థ నాయకునికి నివాళి అర్పించడం బాధాకరమని వారి కుటుంబానికి సిపిఐ పార్టీ అండగా ఉంటూ ఎలాంటి సమస్య వచ్చిన ముందుంటామని రవి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి విజయ సారథి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేస్, సిపిఐ జిల్లా నాయకులు గడ్డం నాగరాజు, కొలుగూరి సది, వడ్డకొండ యశోద, ఐత శ్రీకళ, శైలజ, దివ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

## పంబలా కులవృత్తి జిల్లా అధ్యక్షుడిగా రౌతు హరికృష్ణ

**-రాష్ట్ర కార్యదర్శులుగా గడ్డం రాజయ్య ఎన్నిక**

దుగ్గొండి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన రౌతు హరికృష్ణ తెలంగాణ పంబలా కులవృత్తి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని న్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఇదే గ్రామానికి చెందిన గడ్డం రాజయ్య తెలంగాణ పంబలా కులవృత్తుల కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శులుగా ఎన్నుకున్నారన్నారు. ఈ సందర్భంగా హరికృష్ణ, రాజయ్యలు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ పంబలా కులవృత్తి రాష్ట్ర అధ్యక్షులు సుద్దాల కుమారస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల భూపాల్‌రాజ్, రాష్ట్ర కోశాధికారి బత్తుల శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పంబలా కులవృత్తి కళాకారుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



కాటారం మండలంలోని గంగారం గ్రామ శివారులో గల మానేరు నదిలో గుర్తు తెలియని ఆడ మృతదేహం లభ్యమైనట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ శుక్రవారం తెలిపారు. మృతదేహం వయసు సుమారు 45 సంవత్సరాలు ఉంటుందని పేర్కొన్నారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే ఎస్సై కాటారం 8712658117, సిఐ కాటారం 87126658113 నెంబర్ల ద్వారా సంప్రదించాలని తెలిపారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ధర్నా

బచ్చన్నపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మురళీకృష్ణ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ రూ. 8300కోట్లు బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గోపాల్‌రెడ్డికి అందచేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటమాడుతుందని, ఇప్పటికి కూడా విద్యాశాఖమంత్రిని నియమించలేని ప్రభుత్వానికి విద్యారంగంపై కనీస అవగాహన లేదన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం జిల్లా కార్యాలయం వద్ద ఆందోళన వ్యక్తంచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్, నిఖిల్, శ్రీధర్, ఆనంద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే

దేవరుప్పుల, అక్టోబరు 25 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులను దేవరుప్పుల మండలంలో ఉన్న 26మంది లబ్ధిదారులకు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిండ్ల యశస్వినిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, జిల్లా, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా శేషవాహనంపై శ్రీవేంకటేశ్వరస్వామి పవలింపు సేవ

గార్ల, అక్టోబర్25 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామి వారికి అర్చకులు, భక్తులు పవలింపు సేవలు కన్నుల పండువగా జరిపించారు. శ్రీవేటవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అనంతరం మూడు రోజుల పాటు స్వామి, అమ్మవారలకు పవలింపు సేవలు నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా మొదటిరోజు శుక్రవారం రాత్రి ఆలయ అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, రామయణం అచ్యుతాచార్యులు, విష్ణువర్ధనచార్యులు వేదమంత్రోత్స రణాలతో అమ్మవారలు స్వామివారికి అభిషేకాలు భక్తిశ్రద్ధలతో జరిపించినారు. మేజర్ గ్రామపంచాయితీ మాజీసర్పంచ్ అజ్మీర బన్సిలాల్, పద్మావతి దంపతులు శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, పూలమాలలతో ఘనంగా అలంకరించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రత్యేక శేషవాహనంపై అలంకరించారు. గోవిందా.. హరి గోవిందా... వెంకటరమణ గోవిందా... అంటు భక్తులు స్మరించుకుంటు ఊపుతు పవలింపు సేవలు భక్తిగాపరవంశంతో నిర్వహించారు. స్వామి, అమ్మవారలను స్తుతిస్తు భజనలు, కీర్తనలతో భజనమండలి, భక్తులు సేవించగా శేషవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దర్శమిచ్చారు. కమనీయంగా జరిగిన పవలింపు సేవలో భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించి మోక్షం పొందారు. ఈకార్యక్రమంలో మాజీసర్పంచ్ అజ్మీర బన్సిలాల్, టిటిడి జిల్లా ప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్ మాణిక్యమ్మ దంపతులు, పర్చూరి కుటుంబరావు కనకలక్ష్మీ దంపతులు, పుల్లఖండం రమేష్‌బాబు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, బేతి వెంకటేశ్వర్లు, పుల్లఖండం కవిత, జక్కుల పాండురంగారావు, మహిళభక్తులు, భజన మండలి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌స్కాలర్షిప్ విడుదల చేయాలని ధర్నా

దేవరుప్పుల, అక్టోబరు 25 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సుమ మాట్లాడుతూ స్థానిక అద్దె భవనాల్లో ఉన్న గురుకుల పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించాలని, ఫీజు రియంబర్స్‌మెంట్‌తో సంబంధం లేకుండా చదువు పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వాలని, మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టు ప్రహరీగోడ నిర్మించాలని, మండలంలో ఉన్న విద్యార్థులకు సమయానుసారం బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయాలని, జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రీడా ప్రాంగణంను అమలు చేయాలని కోరారు.




## బతుకమ్మ శిలాఫలకం పగలగొట్టిన వారిని కఠినంగా శిక్షించాలి

నెక్కొండ,అక్టోబర్ 25, ప్రభాతవార్త



అలంకానిపేట బతుకమ్మ ప్రాంగణంలో గత ప్రభుత్వం హాయాంలో 2017 సంవత్సరం దాతల సహాయంతో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఇనాగ్రేషన్ శిలాఫలకం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో పగలగొట్టినారు. అట్టి విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అట్టి ఫిర్యాదు పై శుక్రవారం బతుకమ్మ ప్రాంగణం వద్దకు పోలీసు వారు వచ్చి ఎంక్వైరీ చేస్తున్నారు. కానీ ఏదేమైనా ఇలా చేయడం సరైనది కాదు చాలా బాధాకరం ప్రజలు గమనించండి ఇది మంచి పద్దతి కాదు ఇట్టి వ్యక్తులు ఎవ్వరైనా సరే కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## మతాల మధ్య చిచ్చు పెడుతున్న ఆర్ఎస్ఎస్

చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త

లౌకిక ప్రజాస్వామ్యానికి నిలయంగా మారిన భారతదేశంలో ఆర్ఎస్ఎస్ మతాల మధ్య చిచ్చు పెడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పార్టీ మహాసభ పరికి మధూకర్, ఎనుగుతల నరేష్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టారు. పార్టీ సీనియర్ నాయకుడు మంతూరి ఐలయ్య జెండావిష్కరణ చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ అశాంతికి గొడవలకు బిజెపి, ఆర్ఎస్ఎస్ రెండు కవల పిల్లలన్నారు. దేశంలోనే మైనార్టీ వర్గాలపై భౌతిక దాడులు జరుగుతున్నాయన్నారు. పరోక్షంగా ప్రత్యేక్షంగా మత విద్వేశాలు రెచ్చగొట్టడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయక ఇలాంటి దిగజారుడు విధానాలు అవలంభించడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సభ్యుడు భూక్య సమ్మయ్య, మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, మాదాసి యాకుబ్, మండల కమిటీ సభ్యులు మొగులోజు శారద, చింతకింది వెంకన్న, కుక్కల రాజు, ఎండి. యాకుబ్, సాంబయ్య, బాబు, సతీష్ పాల్గొన్నారు.



# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం

కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బయ్యారం సబ్ సెంటర్‌లోని ఆరోగ్య ఆయుష్మాన్ మందిరాన్ని నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) బృందం సందర్శించింది. స్థానిక వైద్యాధికారిని డాక్టర్ మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ప్రియాంకలు ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీల సేవల గురించి, చిన్న పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల గురించి, క్షయ వ్యాధుల మందుల నివారణ మందుల గురించి, బిపి, షుగర్ పెషెంట్ల గురించి వారికిచ్చే మందుల గురించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిల్వఉన్న మందుల గురించి, ఆయుష్మాన్ మందిరంలో



ఉన్న మందుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులకు వచ్చే పెషెంట్లను స్వయంగా వారికి అందించే ఆరోగ్య సేవలు, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, బయ్యారం సబ్ సెంటర్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో అందుతున్న ఆరోగ్య సేవల గురించి వివరాలను అడిగి తెలుసుకొని అందుతున్న ఆరోగ్య సేవల గురించి సంతృప్తి వ్యక్తం చేసి సేవలు భాగున్నాయని తెలిపారు. సందర్భన కార్యక్రమంలో కన్సల్‌టెంట్ పిహెచ్‌ఏ ఎన్‌హెచ్‌ఆర్‌సి కన్నన్, స్టేట్ ఎన్‌క్యూఎస్ మానిటర్ విజయలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, చిరంజీవి, స్థానిక వైద్యాధికారిని డాక్టర్ మంతేన మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ తోడే ప్రియాంక, హెల్త్ సూపర్‌వైజర్ పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ఏఎన్‌ఎంలు పి.లక్ష్మి, కుమ్మరి రజిత, ఆశా కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.




## ఎల్‌ఆర్‌ఎస్ సర్వేను పర్యవేక్షించిన మండల ప్రత్యేకాధికారి

కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీలో నిర్వహిస్తున్న ఎల్‌ఆర్‌ఎస్ సర్వేను మండల ప్రత్యేకాధికారి డి.సంజీవరావు శుక్రవారం పర్యవేక్షించారు. సర్వే విషయమై పాటించవలసిన తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ సర్వేలో మండల ఇరిగేషన్ ఏఈ రాజేశం, పంచాయతీ కార్యదర్శులు షఫీర్ ఖాన్, రాజశేఖర్, శ్రీనివాస్, గంగాధరణ్ కుమారస్వామి, సురేష్, కృష్ణవేణి, ప్రసన్న, రెవెన్యూ, ఇరిగేషన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ కులస్థులు రాజకీయంగా ఎదగాలి

### -యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామంలో అఖిల భారత యాదవ సంఘం మహా సభ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా గద్దం కొమురయ్య యాదవ్, అధ్యక్షునిగా ఎల్లవేనా రవి యాదవ్, ఉపాధ్యక్షునిగా కాటవేన శివ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎల్లవేనా మహేశ్ యాదవ్, కార్యదర్శిగా మొగిలి శ్రీధర్ యాదవ్, కోశాధికారిగా మొగిలి సంపత్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా ఎల్లవేనా మల్లయ్య యాదవ్, నన్నవేనా మల్లేష్ యాదవ్, మొగిలి గట్టయ్య యాదవ్, మొగిలి రమేష్ యాదవ్, నన్నవేనా పర్వతాలు యాదవ్, ప్రకాశ్ యాదవ్, ఎల్లవేనా రాజయ్య యాదవ్‌లను నియమించినట్లు ప్రకటించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోయిని రాజన్న యాదవ్, గద్దం చంద్రయ్య యాదవ్, కొడారి చిన్న మల్లయ్య యాదవ్, యువజన నాయకులు మొగిలి రాజ్ కుమార్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో యాదవులు ఐకత్యగా ఉండి రాజకీయంగ ఎదగాలని పిలుపునిచ్చారు. కమిటీ నియామకం పట్ల రేగులగూడెం గ్రామ యాదవ కుల బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

## కొమురం భీం స్ఫూర్తితో ముందుకు సాగాలి

### -నాయకపోడు సేవా సంఘం మండల అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం

### -యామన్‌పల్లిలో ఘనంగా కొమురం భీం వర్ధంతి వేడుకలు

మహాముత్తారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



కొమురం భీం స్ఫూర్తితో ముందుకు సాగాలని నాయకపోడు సేవాసంఘం మహాముత్తారం మండల అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం పిలుపునిచ్చారు. శుక్రవారం కొమురం భీం వర్ధంతిని పురస్కరించుకొని మహాముత్తారం మండలం యామన్‌పల్లి గ్రామంలో గల కొమురం భీం విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీలా హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమురం భీం అనిఅన్నారు. జల్ జమీల్ జల్ జంగిల్ కోసం నిరంతరం పోరాడిన వీరుడు కొమురం భీం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందేల రాంచందర్, టిపిసీసీ సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి, తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు పిల్లి నాగయ్య, ఆదివాసీ నాయకుడు తోట దేవరాజు, ఇనుముల వెంకటేష్, బెల్లంకొండ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌తో నిరుపేదలకు వరం

### -కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ

చిట్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త



సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండల కేంద్ర శివారు వెంకట్రావుపల్లి (సి)కి చెందిన చిలుకల ఐలుకొమురు, చింతకుంట రామయ్యపల్లి గ్రామానికి చెందిన ఏనుగు పుష్పకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిలుకల రాజకొమురయ్య, నాయకులు గంగాధరి రవీందర్, చిలుముల రాజమౌళి, ధానవేని రాయ కొమురయ్య, నటరాజ్, పిట్టల సాంబయ్య, బొజ్జం వేణు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గ్రామ కమిటీలను రద్దు చేయాలి

### -బిజెపి నాయకుడు పంచిక మహేష్

చిట్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త



ఇందిరమ్మ గృహాల ఎంపిక కోసం గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ కమిటీల నిర్మాణాన్ని చేపట్టాలని, ఏకపక్షంగా వేసిన కమిటీలను రద్దు చేయాలని బిజెపి జిల్లా నాయకుడు పంచిక మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీలను ఇలాంటి గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా, కేవలం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలోనే కమిటీ నిర్మాణాలు చేశారని ఆరోపించారు. దీనివల్ల అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. కమిటీల నిర్మాణం గ్రామ సభల ద్వారా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల ఎంపికలో పారదర్శకత పాటించేందుకు అన్ని పార్టీల నాయకులతో, గ్రామసభల ఏర్పాటుచేసి కమిటీలను ఎన్నుకోవాలని సూచించారు.

## నేడు గణపురం మండలంలో ఎమ్మెల్యే గండ్ర పర్యటన

గణపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేడు మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో నూతన అంగన్వాడీ సెంటర్లు, బిటి రోడ్ల శంకుస్థాపనను, పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఈ సందర్భంగా తెలపారు.

## స్మశాన వాటిక వద్ద జ్ఞాపకార్థ బెంచీల ఏర్పాటు

కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త




కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి స్మశాన వాటిక వద్ద వృద్ధులు కూర్చోవడానికి ఇబ్బందికరంగా ఉండడంతో పరిస్థితిని అర్థం చేసుకొని తండ్రుల జ్ఞాపకార్థంగా రెండు బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గారేపల్లి గ్రామానికి చెందిన వైశ్య కులస్థులు అనంతుల శ్రీనివాస్, కముటాల రవీందర్‌లకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## గాంధీనగర్‌లో మట్టి మాఫియా

### -పట్టపగలే విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు

### -పట్టించుకోని రెవెన్యూ అధికారులు


గణపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

గణపురం మండలంలోని గాంధీనగర్ లోని గుట్టపై అక్రమంగా మట్టి మాఫియా కొనసాగుతోంది. మైనింగ్ అధికారుల అనుమతులు లేకుండా పట్టపగలే ఇష్టరాజ్యాంగ జెసిబిలను ఏర్పాటు చేసి ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు. కానీ అధికారులు చూస్తున్నప్పటికి చోద్యం చూస్తున్నారని గాంధీనగర్‌కు చెందిన కొందరు వ్యక్తులు మాఫియాగా ఏర్పడి విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నారు. అక్రమంగా తరలించే మట్టిని లక్షలాది రూపాయలకు విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# అరుణాచలగిరి ప్రదక్షిణ భక్తులకు వరంగల్-1 డిపో నుండి ప్రత్యేక బస్సు

### -ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను



ప్రభాతవార్త- బాలసముద్రం: తమిళనాడు అరుణాచలగిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు ఆర్టీసీ శుభవార్త తెలియజేసింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 15న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీజీఎస్ఆర్టీసి వరంగల్-1 డిపో నుండి ఏర్పాటు చేయడము జరిగిందని ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. సర్వీసు నెంబర్ 92222 గల సూపర్ లగ్జరీ బస్సు నవంబర్ 13న మధ్యాహ్నము 03.00 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నవంబర్ 14వ తేది ఉదయం 06.00 గంటలకు ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనము, మధ్యానము 1:00 గంటలకు వెల్లూరులోని మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం సాయంత్రం 7 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది. అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత నంబర్ 15 మధ్యాహ్నం అరుణాచలం నుంచి బయలుదేరి ఉదయం జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నిదికి వెళ్తుంది. అక్కడ దర్శనానంతరం హన్మకొండకు చేరుకుంటుంది. అరుణచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీజీఎస్ఆర్టీసి అందిస్తోంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.4500గా పిల్లలకు రూ.3000గా సంస్థ నిర్ణయించిందని రీజినల్ మేనేజర్ తెలియజేశారు. అన్ని సెస్ చార్జీలు టోలు టాక్సులు, బోర్డర్ టాక్స్ కలుపుకొని టూర్ ప్యాకేజీగా అందిస్తుంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలగిరి ప్రదక్షిణకు భక్తుల రద్దీ దృష్ట్యా హన్మకొండ బస్ స్టేషన్ నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టి.జీఎస్ఆర్టీసి వరంగల్-1 డిపో ఏర్పాటు చేసింది. ఈ సదుపాయాన్ని అరుణాచలగిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ టూర్ ప్యాకేజీని సంస్థ అధికారిక వెబ్‌సైట్ టీఎస్ఆర్టీసిఆన్‌లైన్.ఇన్‌లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవమన అని అన్నారు. ఈ అరుణాచల గిరి ప్రదక్షిణ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.4500గా పిల్లలకు రూ. 3000గా సంస్థ నిర్ణయించింది. వరంగల్, హనుమకొండ, కాజీపేట చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని హనుమకొండ బస్టాండ్‌తో పాటు సమీప టీజీఎస్ ఆర్టీసి రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చు. ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి సమాచారం కోసం 9959226056, 94941079944 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు.

# ఆరోగ్య సేవలో ఆశా వర్కర్లది ప్రత్యేక స్థానం

### -ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి




ప్రభాతవార్త- సుబేదారి: ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని కోవిడ్ సమయంలో ఏఎన్ఎంలు, ఆశాలు అందించిన సేవలు మరువలేనివని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఐఎంఎ హాల్ వరంగల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలకు రిజిస్టర్లను పంపిణి చేశారు. ఏఎన్ఎంలు, ఆశాలు పని ఒత్తిడిని ప్రభుత్వం గుర్తించిందని ప్రజా ఆరోగ్యం కోసం పనిచేసే వారికి తాము ఎప్పుడు అండగా ఉంటామని ఇంకా బాధ్యతతో సమిష్టిగా పని చేస్తూ జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఒక కుటుంబ సంక్షేమ కేంద్ర పరిధిలో 99మంది ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నారని పని భారం ఉన్నప్పటికీ అన్ని వేళలా ప్రజలకు అండగా ఉంటున్నారని అభినందించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజారోగ్యంలో పనిచేసే వారికే ప్రత్యేక గుర్తింపు సముచిత స్థానాన్ని కల్పిస్తామన్నారు. ఎంతో గౌరవం ఉన్న ఏఎన్ఎంలు, ఆశాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని జీతాల విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అలాగే ముఖ్యమంత్రి ప్రకటించబోతున్న ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన ఏఎన్ఎంలు ఆశాలకు అవకాశం కల్పిస్తామన్నారు. తమ సమస్యలను, పని భారాన్ని గౌరవ ఎమ్మెల్యేకి వివరించి వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ డా.కే.లలితాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఇష్టాకర్, అహ్మద్ ప్రోగ్రాం అధికారి ఎన్‌సిడి డాక్టర్ నాగరాజు, ప్రోగ్రాం అధికారి ఏసిహెచ్ వి.అశోక్‌రెడ్డి, డీఎంహెచ్‌వో ఎల్.చంద్రశేఖర్, హెచ్ఈఈవో పట్టణ ఆరోగ్య కేంద్ర ఆశాలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని అసమానతలు వివక్షతకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలి:

### పీడీఎస్‌యు -యాభై ఏళ్ల పోరాట స్పూర్తి సభలో ప్రొఫెసర్ కే.లక్ష్మినారాయణ

ప్రభాతవార్త-బాలసముద్రం: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్ధి సంఘం 50 ఏళ్ల పోరాట స్పూర్తి సభలో పిడిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్రెడ్డి అధ్యక్షతన యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్స్‌లో జరిగింది. ఈ సభకు ముందుగా హనుమకొండలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కు నుండి వేలాది మంది విద్యార్థులతో విద్యార్థుల స్పూర్తి ప్రదర్శన కాజీ జంక్షన్, అమరవీరుల జంక్షన్, సుబేదారి మీదుగా నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన పిడిఎస్ 50 ఏళ్ల పోరాట స్పూర్తి సభలో ప్రధాన వక్తలుగా హాజరైన ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, ప్రొఫెసర్ కే.లక్ష్మినారాయణ మాట్లాడుతూ పిడిఎస్‌యు విద్యార్థి సంఘం 70వ దశకంలో స్వేచ్ఛ ప్రజాస్వామ్యం సమానత్వం కోసం ప్రపంచ వ్యాప్తంగా పోరాడుతున్న విద్యార్థి ఉద్యమాల స్పూర్తితో 1974లో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్‌ల నాయకత్వంలో ఏర్పడి దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో మెడికల్ కాలేజీల ఏర్పాటును వ్యతిరేకించి ప్రభుత్వాలను గద్దె దింపిన చరిత్ర ఈ రాష్ట్రంలోని పీడీఎస్‌యుకు మాత్రమే ఉందని అన్నారు. పేద, దళిత, గిరిజన వెనుకబడిన అణగారిన వర్గాల విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్ పెంపుకొరకు రాజీలేని పోరాటాలు నిర్మించి విద్యార్థుల హక్కులను సాధించిన ఘతన పిడిఎస్‌యు సంఘానికి ఉందని అన్నారు. అదేవిధంగా సమాజంలో ఉన్నటువంటి కుల వివక్ష అంటరానితనం, మహిళలపై అత్యాచారాలు దాడులకు వ్యతిరేకంగా ప్రాణాలను ఎదురొడ్డి నిలబడ్డ సంస్థ పిడిఎస్‌యు కుల నిర్మూలన జరగాలని విస్తృతంగా సమాజంలో ప్రేమ పెళ్లిళ్లను ప్రోత్సహించిందని ప్రేమ పెళ్లిళ్లు చేసుకున్న వారిపై అగ్రవర్ణాల దాడులకు వ్యతిరేకంగా వారికి అండగా నిలిచిన సంస్థ పీడీఎస్‌యు ఉందని అన్నారు. ఈ సభలో పిడిఎస్‌యు జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ, ఐఎఫ్‌టియు జాతీ అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ, ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి ప్రతాప్‌రెడ్డి, పీడీఎస్‌యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్న అప్పారావు, పీడిఎస్‌యు జాతీయ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఈడంపాక విజయకన్నా, పీడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సాంబ, పీవోడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సరళ, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్, గణేష్, సైదులు, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు సుమన్, పీడిఎస్‌యు వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అర్జున్, మిశ్రిన్‌సుల్తానా, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ రంజిత్, వంశీ, కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి మర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.







## కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రామారావు ఆధ్వర్యంలో షాపుల తొలగింపు



ప్రభాతవార్త- సుబేదారి: హనుమకొండ సుబేదారిలోని సర్క్యూట్ హౌస్ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా టిఫిన్ సెంటర్లు నడిపిస్తూ రోడ్డును ఆక్రమించుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ టిఫిన్ సెంటర్లను నడిపిస్తున్నారు. ఈ క్రమంలో కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రామారావు ఆధ్వర్యంలో తొలగింపు కార్యక్రమం చేపట్టి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామారావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. ఇదేవిధంగా జరుగుతుంది. చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## రైతుల రుణాలు మాఫీకాకుండా కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

సంగెం, అక్టోబర్ 25, ప్రభాతవార్త: సంగెం మండల పరిధిలోని రైతు సేవా సహకార సంఘంలో రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ కాలేదని దీని వెనుకాల సంబంధిత అధికారుల హస్తం ఉందని వీరిపై చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎండి.ఇస్మాయిల్, జిల్లా కార్యదర్శి కుసుంబ బాబురావులు, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి సొసైటి అధికారులపై విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాకుండా కారకులైన సొసైటి బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని సొసైటిలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేసి అభివృద్ధికి పాల్పడ్డ అధికారులపై కేసులు పెట్టి సొసైటికి సంబంధించిన ఆస్తులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. కాపుల కనపర్తి సొసైటి రైతులతో స్థాపించబడినదని అలాంటి రైతులను వారిని రుణమాఫీకి అర్హులు కాకుండా చేసింది సొసైటి అధికారులే అని వారు ఆరోపించారు. రైతులకు సొసైటిల ద్వారా ఎరువులు, విత్తనాలు, గోదుమలు, అన్ని రకాల వ్యవసాయ పరికరాలు అందజేయాలని అదేవిధంగా సొసైటిలో ఫోర్జరీ సంతకాలు పెట్టి రైతుల పేరిట దొంగ రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. దీంతో కొంత మంది అప్పులు లేకున్నా కూడా వారిపై సొసైటిలో అప్పులు ఉన్నట్లు రికార్డుల్లో చూపిస్తున్నాయని వారు తెలిపారు. సొసైటిలో జరిగిన అవినీతిపై క్రింది నుంచి పై స్థాయి అధికారులకు విచారణ చేపట్టి సొసైటిలను అభివృద్ధి దిశలో నడిపించాలని అవినీతికి పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతంగాన్ని కాపాడాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన విజ్ఞాపన పత్రంలో కోరారు. గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ కూడా కల్పించిందని,రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వకుండానే బ్యాంకు సిబ్బంది జాప్యం చేస్తూ మళ్లీ వాళ్లపై అనేక భారాలు మోపుతూ రైతులను బాదపెట్టిస్తున్నారని ఇప్పటికైనా పై అధికారులు స్పందించి రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతంగాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే జిల్లాలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విచారణ చేపడుతామని తెలిపారు.

## శాయంపేట మండల ప్రజలు సంతోషంగా ఉండాలి

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

శాయంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త: శాయంపేట మండల ప్రజలు సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని గోవిందాపూర్ శివారులో గల వాహెబ్‌నగర్ దర్గా షరీఫ్‌ను పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారాపెల్లి రవీందర్‌తో కలిసి దర్శించుకున్నారు. దర్గా జెండా పండుగలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో జిన్నా రాజేందర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మారపల్లి కట్టయ్య, నిమ్మల రమేష్, కుక్కల బిక్షపతి, తక్కల్ల సాంబయ్య, సాదు, నాగరాజు, మత పెద్దలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎంపీటీసీ

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సీతక్క

కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరతున్నా

వెంకటాపూర్ మాజీ ఎంపీటీసీ బాషబోయిన పోశాలు



**ములుగు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బాషవేని పోషాలు యాదవ్, టీపీసీసీ సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరాడు. ఆయనను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) బాషబోయిన పోషాలుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోషాలు యాదవ్ మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రజా సంక్షేమం కోసం జరిగిన పనులు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. మంత్రి సీతక్క ములుగు ప్రాంతంలో చేస్తున్న ప్రజాకర్షక పనులను చూసి పార్టీ నేతలందరితో కలిసి ప్రజా సంక్షేమం కోసం పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిల్కూరి ఐలయ్య, ములుగు నియోజకవర్గ యూత్ అధ్యక్ష అభ్యర్థి మారం సుమన్ రెడ్డి, ఎంపీటీసీ రవి, బానోతు భాస్కర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నోజు శ్రీను, బోయిని సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డిని కలిసిన వెంకటేశ్వరపల్లి గ్రామ కాంగ్రెస్‌నాయకులు

*రాయపర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స అనంతరం బంజార హిల్స్‌లోని ఝాన్సీరెడ్డి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిని శుక్రవారం వెంకటేశ్వరపల్లె గ్రామ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కోలుకొని త్వరగా ప్రజా క్షేత్రం లోకి తిరిగి వచ్చి తమ సేవలను తిరిగి కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కొనుకటి రవీందర్‌రెడ్డి, ముఖ్య నాయకులు నకిరెడ్డి రాజుకుమార్, సుదగాని నారాయణ, భూక్య భిక్షం నాయక్, పార్టీ యూత్ అధ్యక్షుడు కొనుకటి మహేందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంద రాజు, యూత్‌నాయకులు కొనుకటి మురళి, కొనుకటి లింగన్న, నకిరెడ్డి ప్రవీణ్, బాషబోయిన రాజు పాల్గొన్నారు.

## ఇంటర్ యూనివర్శిటీ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ కేయూ బ్యాడ్మింటన్ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చెన్నై, అక్టోబరు 26నుంచి జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు.

## నేడు స్నేహ పరిమళం సంచిక ఆవిష్కరణ

*చిట్యాల రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

తెలంగాణ గ్రామ నామాల పరిశోధకుడు, ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ మండల స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన సంస్మరణార్థం పలువురు కవులు, రచయితలు రూపొందించిన స్నేహ పరిమళం సంస్మరణ సంచికను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఈ నెల 26న నల్గొండలోని యూటీఎఫ్ భవన్‌లో సాయంత్రం ఆవిష్కరించనున్నారని సృజన సాహితీ సంస్థ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనంద్, కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## చట్ట వ్యతిరేక పనులను మానుకోవాలి

-వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్



**ప్రభాతవార్త- సుబేదారి:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, కార్యచరణలో భాగంగా ఆటోనగర్‌లోని బాలుర పరిశీలక గృహమును వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ సందర్శించారు. అక్కడి బాలలతో మాట్లాడుతూ వారిలో మార్పు రావాలని చట్ట వ్యతిరేక పనులకు స్వస్తి చెప్పి క్రమశిక్షణతో కూడుకున్న జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. విద్యార్థులకు బోధన మరియు, మంచి నడవడి నేర్పుతున్న ఉపాధ్యాయుడిని అభినందించారు. బాలుర పరిశీలక గృహంలో పరిసర ప్రాంతాలను రిజిస్టర్‌లను, ఆహార సరుకులను, రోజువారి ఆహార నియమావళిని, ఔషదాలను, సీసీకెమెరాలను తనిఖీ చేయడం జరిగింది. పరిశీలక గృహంలోని బాలురతో వ్యతిరేకంగా సంభాషించడం జరిగింది. ఎల్లప్పుడు పరిసరాలను గదులను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. బాలురకు అందిస్తున్న వసతులు ఆహార పదర్థాల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సహాయ సహకారాలకైనాను బాలురు ఎవరైనను న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి తగిన సహాయం పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిలర్ సురేష్, హోమ్ సూపరింటెండెంట్ వి.శ్రీదేవి హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్బన్ స్పోర్ట్స్ కేంద్రాన్ని ప్రారంభించిన దాస్యం



**ప్రభాతవార్త- సుబేదారి:** రామారం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కార్భన్ స్పోర్ట్స్ కేంద్రాన్ని శుక్రవారం మాజీ చీఫ్‌విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవనంలో క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. శారీరక శ్రమ తగ్గుతున్న క్రమంలో క్రీడా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. స్పోర్ట్స్ క్లబ్‌లు ఆట విడుపుగా, శారీరక దారుడ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయి. మనిషి జీవితంలో వ్యాయామము ఒక భాగం కావాలని సూచించారు. ఆటలు, వ్యాయామం, చేసే వారు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం కార్బన్ స్పోర్ట్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుంచు కృష్ణ, కాటాపూర్ రాజు, అరవింద్, రాజేష్, జేకేచారి పాల్గొన్నారు.

# ములుగు వార్త

## 30 న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను ఆహ్వానించిన

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ నెల 30న చేయనున్నారు. అసోసియేషన్ ప్రమాణ స్వీకారానికి రావాలని బాదం ప్రవీణ్ మంత్రి సీతక్కను క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగ కలిసి ఆహ్వాన పత్రం అందజేసి కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఆమె తెలిపారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దు

డిప్యూటీ చీఫ్ లిగల్ ఎయిడ్

డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామిదాస్




**ములుగు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారంగా శుక్రవారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాం లో భాగంగా ములుగు పట్టణంలో ఉన్న మెకానిక్ కార్ షెడ్డులు, ట్రాక్టర్ షోరూంలు మరియు గ్యాస్ ఏజెన్సీ లలో బాల కార్మికులను పనిలో చేర్చుకోవద్దని వారితో పని చేయించడం నేరం అని, బాల కార్మికుల చట్టాల గురించి షాప్ యాజమాన్యం వారికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మేహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామిదాస్, అసిస్టెంట్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలు ఢీ డ్రైవర్లకు తీవ్రగాయాలు

*వాజేడు, ప్రభాతవార్త :*





వాజేడు మండల పరిధిలోని గుమ్మడి దొడ్డి బ్రిడ్జ్‌పై ఎదురు ఎదురుగా వస్తున్న రెండు లారీలు ఢీ కొట్టుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వాజేడు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇసుక లోడింగ్ చేసుకొని వెళ్తున్న లారీ దానికి ఎదురుగా ఇసుక లోడ్ కోసం వెళ్తున్న లారీలు ఢీ కొట్టుకోవడంతో లారీ డ్రైవర్లకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఏటూరునాగారం తరలించగా తీవ్ర గాయాలైన నల్గొండ జిల్లా నార్కట్‌పల్లికి చెందిన లారీ డ్రైవర్ చిట్టిపాక కృష్ణని వరంగల్ తరలించినట్లు ఆయన తెలిపారు. ప్రమాదంపై కేసు నమోదు విచారణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మట్టి కోసం అక్రమంగా తాటి,ఈత చెట్ల తొలగింపు





-మితి మిరి హద్దులు దాటుచున్నా డిబిఏల్ వర్కర్లు

-గీత కార్మికుల కడుపుకొట్టిన డిబిఎల్ కంపెనీపై గౌడ కులస్తుల మండ్డిపాటు

-పట్టించుకోని ఎక్సైజ్, పోలీస్ శాఖ

-గౌడ కులస్తులకు న్యాయం చేయాలి

-నియోజకవర్గ కల్లుగీత కార్మిక సంఘం

-అధ్యక్షుడు మార్క అనిల్ గౌడ్ డిమాండ్ చేశారు

**ప్రభాతవార్త ప్రభాతవార్త:** మండల పరిధిలో మట్టి కోసం తాటి ఈత చెట్లను నరికిన వైనం. వివరాలకు వెళితే.. మండల కేంద్రంలో ఎస్సారెస్సీ ఎన్‌హెచ్ 7 జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఎలాంటి అనుమతులు లేకుండా మూడు ఈత, ఒకటి తాటి చెట్లను డిబిఎల్ కంపెనీ దౌర్జన్యంగా తొలగించింది. ఇదేంటని ప్రశ్నించిన గౌడ కులస్తులకు సమాధానం చెప్పకుండా పూర్తిగా దాటవేసే ధోరణిలో స్పష్టంగా కనబడ్డిందని అన్నారు. ఈ ఘటన పట్ల స్థానికులు, మండల ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. జీవన ఉపాధి పొందే గౌడ కార్మికులు తాటి చెట్లు నరకడంతో జీవనోపాధి కోల్పోయామని, మా జీవితాలు రోడ్డున పడ్డాయని గీత కార్మికులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఎక్సైజ్ పోలీస్ కార్యాలయ చుట్టూ తిరుగుతున్నామని, సమస్యను దాటవేసే దూరంలో డిబిఎల్ కంపెనీ ఉందని, వారికే వత్తాసు పలుకుతుండడం గమనార్హం. తాటి చెట్లను తొలగించే ముందు ఎక్సైజ్ శాఖ అనుమతులు తీసుకున్నాకే నష్టపరిహారం కట్టించినాక తొలగించాలి. కానీ డిబిఎల్ కంపెనీ ఎలాంటి అనుమతులు లేకుండా ఈత తాటి చెట్లను తొలగించడం తీవ్రదుమారం రేపుతుంది. డిబిఎల్ కంపెనీ వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై హుస్నాబాద్ కళ్ళు గీత కార్మిక సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు మార్క అనిల్ గౌడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాటి, ఈత చెట్ల తొలగింపు విషయంలో ఎవరినైనా ఉపేక్షించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ చూపెట్టి వత్తాసు పలికిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేని సమయంలో గౌడ కులస్తులు తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరశురాముల గౌడ్, యాదగిరి గౌడ్, జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, గొడిశాల కుమార స్వామిగౌడ్, గొడిశాల సదానందం గౌడ్, గొడిశాల సుమన్ గౌడ్, శ్రీపతి బుచ్చినాదం, గోడిశాల విక్రం గౌడ్, జనగని సురేష్, జనగాని రాజు, కందాల మొగిలి, గొడిశాల రాజేష్, బుర్ర వీరస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## మత్తు పదార్థాలు, మొబైల్ వినియోగంపై అవగాహన

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

అమర వీరుల సంస్మరణ కార్యక్రమంలో ఎస్ఐ తాజుద్దీన్



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తాజుద్ధీన్ అన్నారు. శుక్రవారం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం ,ఫ్లాగ్ డే సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంస్మరణ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగంపై మరియు మొబైల్ వాడకం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్ధీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడంలో విద్యార్థులు, యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని రొయ్యూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించి గ్రామంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్‌శాఖ కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వికాలంగుడికి వీల్ చైర్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రేణుక, అధ్యాపకులు మరియు యువత, విద్యార్థినీ, విద్యార్థులు, రొయ్యూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబానికి ప్రమాద భీమా అందజేత

*భీమదేవరపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :*



కార్యకర్త కుటుంబానికి ప్రమాద భీమా పత్రం టిఆర్ఎస్ అగ్ర నాయకులు అందజేశారు. ఇటీవల వంగర గ్రామానికి చెందిన భూనాద్రి వెంకటస్వామి భార్య అయిన లక్ష్మి ప్రమాదవశాత్తు ఐదు నెలల క్రితం మృతి చెందగా మృతురాలు టిఆర్ఎస్ కార్యకర్త అయినందున టిఆర్ఎస్ పార్టీ అగ్రనాయకులు రెండు లక్షల రూపాయల ప్రమాద భీమా నగదును మంజూరు చేసి మంజూరు పత్రం వెంకటస్వామికి లీగల్ అడ్వకేట్ సో ముబారక్ వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కీర్తి రెడ్డి వాసుదేవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ కండే సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలి

-ఆర్డిఓ వెంకటేష్

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి హనుమకొండ జిల్లా ఆర్డిఓ వెంకటేష్, తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజావాణి గ్రీవెన్స్‌లో వచ్చిన అప్లికేషన్‌లను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని, తహసిల్దార్ జగత్ సింగ్, డిప్యూటీ తహసిల్దార్ బద్రు నాయక్, ఆర్ఐ సదానందంను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రజావాణిలో ఇచ్చిన పెండింగ్ దరఖాస్తులను ఎందుకు పెండిగ్ పెట్టరానీ, వాటిని త్వరగా పరిశీలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగత్ సింగ్‌తోపాటు డిప్యూటీ తహసిల్దారర్ బద్రు నాయక్, కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాష్ రూమ్స్ త్వరగా పూర్తి చెయ్యాలి

-ఎంపీడీవో ఎన్.విజయ్‌కుమార్



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** మండలంలోని దామెర గ్రామంలో ప్రైమరీ పాఠశాలలోను సందర్శించిన ఎంపీడీవో ఎన్.విజయ్ కుమార్, ఎంఈఓ నారాయణరావు విద్యార్థుల పట్ల విద్య గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వాష్ రూమ్‌లను కూడా త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ, గ్రామ కార్యదర్శి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో ఏబీవీపీ సభ్యత్వ నమోదు

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



కేయూలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఏబీవీపీ కేయూశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఏబీవీపీ విద్యార్థి వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులందరూ కూడా దేశభక్తిని అలవర్చుకోవాలని, ఈ దేశంలోనే ఉంటూ విదేశీ భావజాలంతో ఈ దేశాన్ని నాశనం చేయాలని కొన్నిశక్తులు యూనివర్శిటీ వేదికగా పనిచేస్తున్నాయని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండి విదేశి విశృంఖల శక్తులను తుద ముట్టించాలని అన్నారు. కార్యక్రమంలో యూనివర్శిటీ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి అంబాల కిరణ్, యూనివర్శిటీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, రాష్ట్ర నాయకులు చట్ల సతీష్, ప్రశాంత్, ప్రణయ్, రాజు, సాయి, మణికంఠ, చంద్రశేఖర్, మహేష్, సంపత్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

## పాదయాత్రకు మద్దతు ప్రకటించిన మాలమహానాడు నాయకులు

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ భద్రాచలం నుండి హైదరాబాదు వరకు చేపట్టిన పాదయాత్ర ప్రారంభంలో ఏటూర్‌నాగారానికి చెందిన మాలమనాహాడు నాయకులు శుక్రవారం పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పెయ్యాల సమ్మయ్య, దబ్బుల నర్సయ్య, బోడ సారయ్య, కాళ్ల రామకృష్ణ, దాసరి కృష్ణ, వేల్పుల సమ్మక్క, మాదరి రాంబాబు, మాదరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

## కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు

## అవినీతికి ఆజ్యంపోస్తున్న కాంగ్రెస్

## అవినీతి అధికారుల్లారా ఖబర్ధార్

## ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

**మహబూబాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతంగానికి ఇచ్చిన హామీలన్నింటిని తప్పకుండా అమలు చేయాలన్నారు. వర్షాకాలం పూర్తికావోస్తున్నా ఇంతవరకు రైతుభరోసా ఇవ్వకపోవడం రైతులను మోసం చేయడమే అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎవరికి అప్పగించారో చెప్పాలని అసలు ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పెట్టిన విధంగా అన్నిరకాల వరిపంటలకు రూ.500బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి రైతులకు రుణమాఫీ చేయకుండా చిన్నచిన్న కారణాలతో రాష్ట్రంలో ఇప్పటి వరకు 40శాతం మందికి కూడా రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు. హాస్టల్ల దుస్థితి మరీ దయనీయంగా మారిందని నీళ్లచారు, పురుగుల అన్నంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్యసదుపాయాలు లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని అప్పులు చేసి వైద్యం చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారెంటిని కూడా పూర్తిగా అమలు చేయలేదని మండిపడ్డారు. చెరువుల్లో ఇళ్ల నిర్మించారని సాకులతో అనేకమంది పేదల ఇళ్లను నిర్ధాక్షిణంగా కూల్చారని అన్నారు. ఎసిబి ట్రాప్‌లో చిక్కుకున్న అవినీతి అధికారులను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకరావడం క్షమించరాని నేరమని, వారిని జిల్లాకు తీసుకొచ్చి జిల్లాను సర్వనాశనం చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ జిల్లాలో పనిచేసే అధికారులు ప్రజల కోసం పనిచేయాలని లేనియెడల శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపిస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ కమిటీలు అవుతున్నాయని జీవోలో చైర్మన్, వార్డు కౌన్సిలర్ ఉండాలని జీవో ఉన్నా జీవోను బేఖాతర్ చేస్తున్నారని ఆరోపించారు. మీ కమీషన్‌ల కొరకు ఇందిరమ్మ కమిటీలు వేసుకుంటున్నారా అని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి జీవో ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ఏమాత్రం తప్పుదోవ పట్టిస్తే ప్రజాక్షేత్రంలో పోరాటాలు చేసి నిలదీస్తామన్నారు. చెరువు శిఖాల్లో ప్లాట్లు చేసి విక్రయిస్తుంటే జిల్లా కలెక్టర్‌కు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక కార్యకాలపాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు, బిఆర్ఎస్ నాయకులు కన్నా, వెంకన్న, కరుణాకర్‌రెడ్డి, దేవేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.



# ఆహ్లాదాన్ని ఇస్తున్న హరితగుహలు



**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

హరితహారం పథకం ద్వారా గ్రామాలలో రోడ్లకు ఇరువైపులా పెట్టిన మొక్కలు వృక్షాలుగా మారి నేటీ హరితగుహలుగా తయారై బాటసారులకు ఆహ్లాదాన్ని ఇస్తున్నాయి.10 సంవత్సరాల క్రితం హరితహారం పథకం కింద మొక్కలు నాటే కార్యక్రమానికి అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.మొక్కలు నాటేందుకు ప్రతి సంవత్సరం టార్గెట్‌ను ఎంచుకొని ప్రభుత్వ శాఖలు, స్వచ్చంధ సంస్థలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో రహదారులకు ఇరువైపులనే కాకుండా ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలలో మొక్కలు నాటారు.నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా ఎదిగి నీడతో పాటు ఆహ్లాదాన్ని ఇస్తున్నాయి.పలు గ్రామాలలో ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి కలుపుతూ మొక్కలు నాటారు. ఇట్టి మొక్కలు పెద్దవై అల్లుకుపోయి గృహాలుగా దర్శనమిస్తున్నాయి. ఈ హారిత గుహలు చూపారులను ఆకట్టుకుంటు న్నాయి. ఆయా గ్రామాల నుంచి ప్రయాణాలు కొనసాగించేవారు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు,ఇటీవల కాలంలో కొంతమంది యువకులు రహదారుల వెంట కెమెరాలతో దర్శనమిస్తూ ఫోటోషూట్‌లు చేస్తున్నారు. మరికొంతమంది యువకులు షాట్ ఫీల్మ్‌లు ,వెడ్డింగ్ షూట్లు సైతం చేస్తున్నారు. మండలంలోని చంద్రాయపల్లి, బాంజుపేట, మాదన్నపేట, నాగుర్లపల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాలలో ఈ హరితహారం చెట్లతో అల్లుకుపోయిన గుహలు దర్శనమిస్తున్నాయి.

# విద్యుత్ కాంతులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

పట్టణంలోని వరంగల్ రోడ్ సెంటర్‌లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం విద్యుత్ కాంతులతో వెదజల్లుతూ చూపారులను ఆకట్టుకుంటుంది.గతంలో అతిథి గృహంగా ఉన్న భవనాన్ని ఎమ్మెల్యే మాధవరెడ్డి బస్టాండ్ సమీపంలో ఉండడం వలన కార్యాలయానికి వచ్చే వారికి సులువుగా ఉంటుందని క్యాంపు కార్యాలయంగా మార్చి పునరుద్దరణ పనులు చేపట్టారు.కార్యాలయాన్ని అన్ని హంగులతో నిర్మించి కార్యాలయం ముందు గ్రీనరీ ఏర్పాటు, వాహనాలు పార్కింగ్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని పునరుద్దరణ చేశారు.ప్రస్తుతం దీపావళి పండుగ సమీపిస్తున్నందున అధికార పార్టీ నాయకులు ఎంతో చొరవ చూపి భవనం చుట్టూ,భవనం ముందు ఉన్న పలురకాల చెట్లకు ప్రహారీ గోడ, గేటుకు రంగు రంగుల విద్యుత్ లైట్లను అమర్చి సుందరంగా అమర్చారు.దీంతో సాయంత్రం 6గంటల నుంచి రాత్రి అంతా క్యాంపు కార్యాలయం విద్యుత్ కాంతులను వెదజల్లుతూ చూపారులకు ఆకర్షణంగా దర్శనమిస్తుంది.

# స్కూల్ పిల్లలతో సైకిల్‌పై మంత్రి సందడి

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీదర్‌రావు జన్మదినం సందర్భంగా ఆంధ్ర బాలికోన్నత పాఠశాలలోని బాలికలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మడిపల్లి కృష్ణగౌడ్ సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ క్యాంపు ఆఫీస్‌కు మంత్రి కొండాసురేఖ రాగా బాలికలకు సైకిళ్లు పంపిణీ చేసిన విషయం తెలుసుకున్న మంత్రి స్వయంగా వారిని కలవడానికి పాఠశాలకు వెళ్లారు. పిల్లలతో కలసి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ మంత్రి కొండాసురేఖ సైకిల్ తొక్కుతూ పిల్లలతో కలిసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్వారీలో ప్రమాదవశాత్తు యువకుడు మృతి

**ఐనవోలు,ప్రభాతవార్త**



క్వారీలో ఓ యువకుడు స్టోన్ కటింగ్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి మృతి చెందిన సంఘటన వనమాలకనపర్తి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం,ఈస్ట్ చంపారణ్ జిల్లా,హర్పూర్ గ్రామానికి చెందిన యగు సుబోద్ యాదవ్ గత ఎనిమిది సంవత్సరాలుగా వనమాలకనపర్తి గ్రామ శివారులో గల శ్రీ వీరాంజనేయ క్వారీలో మిషన్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు.రోజు వారి మాదిరిగా శుక్రవారం మధ్యాహ్నం స్టోన్ కటింగ్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పై నుండి కాలు జారి కిందపడగా ఎడమ చెయ్యికి ఇతర చోట్ల బలమైన గాయాలయ్యాయి.వెంటనే క్వారీలో పని చేసే తోటి సహచరులు క్షతగాత్రుడిని హుటాహుటిన హన్మకొండలోని తిరుపతిరెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ యశోద ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గం మధ్యలో సాయంత్రం మృతి చెందాడు.మృతుడి సోదరుడు రాజేందర్ కుమారి యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# తులం బంగారంపై అసెంబ్లీలో ప్రశ్నిస్తా

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**బచ్చన్నపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త :**

కళ్యాణ లక్షీనమ లబ్ధిదారులు తులం బంగారం అడుగుతున్నారని, వారికోసం అసెంబ్లీలో అడుగుతానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట కళ్యాణలక్ష్మ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నిన్నటి రోజున ఎమ్మార్వో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీకార్యక్రమం మండలకేంద్రంలోని రైతువేదిక వద్ద ఉందని తెలియచేశారు. ఈసందర్భంగా నేను రెండుగంటలకు వస్తానని తెలియచేయడం జరిగిందని ఐతే శుక్రవారం మధ్యాహ్నం 1.45గంటలకు ఎమ్మార్వో మా పీఏకు ఫోన్‌చేసి ఈకార్యక్రమ రద్దు అయినయందని, మంత్రి వస్తారని తెలియచేశారన్నారు. ఇక్కడికి మంత్రి వస్తే స్వాగతిస్తామని, తమ సమస్యలుకూడా తెలియచేస్తామన్నారు. అధికారులు ఎవరైనా కూడా ప్రోగ్రాం ఏది ఇచ్చారో అది మాత్రమే ఫాలో కావాలని ప్రోటోకాల్ కావాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ వారు అధికారులను ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు. లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయడం మంచిది కాదని అధికారులకు తెలిపారు. వచ్చేసరికి ఇలాంటి సమస్యలు రాకుండా కోఆర్డినేషన్‌తో చేసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని నియోజకవర్గాల్లో ఏవిధంగా కలిసి ప్రోగ్రాం చేస్తున్నారో ఆ విధంగా చేయాలని, ఇక్కడ కూడా అదేవి ధంగా చేద్దాం అన్నారు. లబ్ధిదారులందరికి తులం బంగారం ఇవ్వడంలేదని చెబుతు న్నారు.. వారి తరుపున కూడా ఖచ్చితంగా అసెంబ్లీలో తెలియచేస్తానని అన్నారు. కార్యక్రమంలో పాక్స్‌చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పాక్స్ డైరెక్టర్ మద్దికుంట రాధరెడ్డి, పాక్స్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# బయోటెక్నాలజీ విభాగంలో వైష్ణవికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 25 ప్రభాతవార్త :**

కేయూ విశ్వవిద్యాలయ బయో టెక్నాలజీ విభాగ పరిశోధకురాలు అనుముల వైష్ణవి కి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ అనుముల వైష్ణవి "ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ విసిబుల్ రిపోర్టర్ జెన్ 'రుబి' అండ్ ఎడిటింగ్ ఆఫ్ 'స్మాలో1' జెన్ త్రూ క్రిస్ప్ కేస్ టెక్నాలజీ ఇన్ సోలనమ్ మెలోన్‌గెన ఐ.సివి గ్రీన్ రౌండ్" అనే అంశంపై విభాగ విశ్రాంత సహాయ ఆచార్యులు డాక్టర్ ఎ.వెంకటేశ్వర్ రావు పర్యవేక్షణలోపూర్తి చేశారు. హన్మకొండకు చెందిన డాక్టర్ అనుముల వైష్ణవి ని పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.






# మానసిక ఉల్లాసానికి గేమ్‌జోన్ దోహదం

## గేమింగ్ జోన్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

మానసిక ఉల్లాసానికి గేమ్ జోన్ దోహదం చేస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సు గుట్టలో సిమ్ అండ్ సామ్స్ పార్టీ అండ్ ప్లేటౌన్ గేమింగ్ జోన్‌ను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. వరంగల్ మేయర్ గుండు సుధారాణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. గేమింగ్ జోన్‌లోని ఆటల వివరాలు తెలుసుకుని తాను ఆటలు ఆడుతూ చిన్ననాటి జ్ఞాపకాలు మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆటల వివరాలు, డిస్కౌంట్ కార్డులు, ఫుడ్, అందిస్తున్న సౌకర్యాలపై నిర్వాహకులు మంత్రికి వివరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో శారీరక శ్రమకు ప్రాధాన్యత రోజు రోజుకి పెరుగుతున్న తరుణంలో గేమింగ్ జోన్‌ను ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. పిల్లలు సెల్‌ఫోనుకు అతుక్కుపోతున్న ఈ రోజుల్లో వారికి ఆటలు చాలా అవసరమని మంత్రి అన్నారు. ఆటల ద్వారా పిల్లల్లో గెలుపోటములను సమానంగా తీసుకునే పరిణితి కలుగుతుందన్నారు. పిల్లలతో పాటు వచ్చే తల్లిదండ్రులకు సమయం వృథా కాకుండా శారీరక వ్యాయమానికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం వల్ల ఈ గేమింగ్ జోన్‌కు ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లం పద్మరవి, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కొండా వీరాభిమాని జన్మదినానికి ఆత్మీయ ఆశీస్సులు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



కొండా దంపతుల వీరాభిమాని కోడం శివకృష్ణ సతీమణి కోడం శైలజ జన్మదినం సందర్భంగా శుక్రవారం తమ అభిమాన నాయకురాలు మంత్రి కొండా సురేఖను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శైలజ, శివకృష్ణ దంపతులను నిండు మనసుతో ఆశీర్వదించి ఆత్మీయంగా మిఠాయి తినిపించారు.

# అత్యంత ఖచితత్వంతో పశుగణన నమోదు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

## పశు గణన వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

జిల్లాలో అత్యంత ఖచితత్వంతో పశు గణాంకాల నమోదు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పశు గణన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నేటినుంచి నాలుగు నెలల పాటు ఫిబ్రవరి 28, 2025 వరకు 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను జిల్లాలో 58 మంది పశుగణనకర్తలు, 24 మంది పర్యవేక్షకులను నియమించినట్టు తెలిపారు. జిల్లాలో 13 మండలాలు, 161 రెవెన్యూ గ్రామాల్లో 70 మున్సిపల్ వార్డుల్లో పశు గణన జరుగుతుందన్నారు. జిల్లాలోని 1,24,603 మంది రూరల్, 117982 మంది కార్పొరేషన్, 17936 మంది మున్సిపాలిటీల్లో కుటుంబాలను సర్వే చేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు, ఇలా 16 రకాల పశువులు, మూగ జీవాల సంఖ్యను లెక్కించి యాప్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు వంటి సరఫరా అవుతాయని ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు గణన కర్తలకు సహకరిస్తూ ఖచ్చితమైన వివరాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ బాలకృష్ణ, జిల్లా నోడల్ అధికారి బాలాజీ, పశు వైద్యాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యాక్ ఫౌండేషన్ ద్వారా బిజెపి కార్యకర్తలు ఆర్థిక సాయం



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

వరంగల్ నగరంలోని చార్‌బౌలి ప్రాంతంలో నివసిస్తున్న గంజి శ్రీధర్ అనే బిజెపి కార్యకర్తకు గత నెలలో రైలు ప్రమాదంలో కాలు విరిగి శస్త్రచికిత్స జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద అయిన శ్రీధర్‌కు వ్యాక్ ఫౌండేషన్ ద్వారా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ రూ.8 వేల ఆర్థిక సాయం అందించారు. వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 700 పైచిలుకు కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం, ఉచిత కంటివైద్య శిబిరాలు నిర్వహించి కంటి చూపు కోసం ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాక తల్లిదండ్రిని కోల్పోయిన అనాథ పిల్లల చదువులకు ఆర్థిక సాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద్ సింగ్, 26వ డివిజన్ అధ్యక్షులు ఆకిన సాగర్, 99వ బూత్ అధ్యక్షుడు వంగ సంతోష్, బిజెపి కార్యకర్తలు, సాయి, గోపు రాజేష్, యువమోర్చా డివిజన్ అధ్యక్షులు పవన్, లద్దు గంజి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా కోసం పైప్ లైన్ పనులు

**నడికూడ, ప్రభాతవార్త:**



నడికూడ మండల కేంద్రంలో 9 వార్డుకు వెళ్లే వాటర్ పైపు లైన్ కూడుకుపోయి వాటర్ సరఫరాకు అంతరాయం కలగడంతో వార్డు ప్రజలకు ఇబ్బందులు పడుతున్నందున సిడిఎఫ్ నిధుల నుండి కొత్త పైప్ లైన్ వేయడం జరిగింది. మాజీ సర్పంచ్ ఊర రవిందర్‌రావు, కార్యదర్శి సందీప్, మాజీ ఉప సర్పచ్ కిన్నెర మణి, గొడిశాల రంజితలు పనులను పర్యవేక్షిస్తూ దగ్గరుండి పనులను చేపించడం జరిగింది.

# మండల వనరుల కేంద్రం ప్రారంభం

**నడికూడ, ప్రభాతవార్త:** నడికూడ మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలోని ఒక గదిలో మండల వనరుల కేంద్రం కార్యాలయం ప్రారంభించినట్టు మండల విద్యాశాఖ అధికారి హనుమంతు తెలిపారు. ఈ ప్రారంభోత్స వానికి ముఖ్య అతిధిగా మండల ఎంపిడిఓ శ్రీనివాస్, డిప్యూటి తహశీల్దార్ అన్ని ఉపాధ్యా సంఘాల బాధ్యులు అచ్చ సుదర్శన్, రాజేందర్‌బాబు, అశోక్, బిక్షపతి, రావుల రమేష్, దాసరి శ్రవణ్, ఉపాధ్యాల బృందం, ఎమ్ ఆర్‌సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రాశి స్విఫ్ట్ పత్తిపంటపై రైతు క్షేత్ర ప్రదర్శన



**నడికూడ, ప్రభాతవార్త:**

రాశి స్విఫ్ట్ పత్తి పంటపై రైతు క్షేత్ర ప్రదర్శన పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామ శివారులోని రైతు సత్యనారాయణ పంట చేనులో రీజనల్ బిజినెస్ మేనేజరు, ప్రదీప్‌కుమార్, టెరటరీ సేల్స్ మేనేజరు పవన్‌రెడ్డిలు నిర్వహించారు. ఈ ప్రదర్శనకు చుట్టు పక్కల వివిధ గ్రామాల నుండి, నడికూడ మండల రైతులు దాదాపుగా 350 మంది రైతులతో ఈ ప్రదర్శన జరిగింది. చీ

ఈ సందర్భంగా రీజనల్ బిజినెస్ మేనేజరు, ప్రదీప్‌కుమార్, టెరటరీ సేల్స్ మేనేజరు పవన్‌రెడ్డిలు మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ అనే హైబ్రిడ్ పత్తి తొందరగా పంట కాపు వచ్చే రకం అని రెండో రకం వేసుకునే రైతులకు అనుకూలం అని ప్రతి కూల పరిస్థితులను తట్టుకొని ఎక్కువ కాయలను నిలుపుకొని రైతులకు అధ్యదిక దిగుబడి ఇచ్చే రకమని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి రైతులతో పాటు డీలర్లు పాల్గొన్నారు.

# సోల రవి కుటుంబానికి నన్నపునేని పరామర్శ

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

వరంగల్ నగరంలోని దేశాయిపేటకు చెందిన సోలరవి తండ్రి ఇటీవల మృతి చెందారు. కాగా వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శుక్రవారం రవి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పోతు కుమారస్వామి, సోల రాజు, గోపాలరావు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో రసాభస

**- బీఆర్ఎస్- కాంగ్రెస్**

**నాయకుల మధ్య వాగ్వాదం**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జనగామ జిల్లాకేంద్రంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఇరుపార్టీల మధ్య వాగ్వాదంతో కార్యక్రమం రసాభసగా మారింది. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని గాయత్రి గార్డెన్స్‌లో కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, తోపాటు ఇరుపార్టీల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా, కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన తులం బంగారం ఎక్కడా అని ప్రశ్నించడంతో ఒక్కసారిగా సభా ప్రాంగణంలో కాంగ్రెస్‌నాయకులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదాలతో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో ఇరుపార్టీల నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎదుట ఒకరినొకరు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడంతో సభ ప్రాంగణం గందరగోళంగా తయారైంది. దీంతో కాంగ్రెస్‌నాయకులు గత ప్రభుత్వ విధానాలతోనే ఆర్థికలోటు ఏర్పడిందని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించడంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొద్దినెలల్లోనే రుణమాఫీతోపాటు పలు పథకాలను అమలు చేస్తుందని, అన్నిహామీలను త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుందని అంతలోనే తొందరపాటు ఎందుకని సమాధానం మిచ్చారు. ఇరుపార్టీల నాయకులు ఎదురెదురుగా వాగ్వాదాలకు దిగడంతో ఇరుపార్టీల నాయకులను ఎమ్మెల్యేతోపాటు ఇరుపార్టీల నాయకులు నచ్చచెప్పే ప్రయత్నం చేసినకూడా వారు వినకపోవడంతో పోలీసులు చొరవతీసుకుని ఇరుపార్టీల నాయకులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసి సద్దుమణిగించారు. మొత్తానికి కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇరుపార్టీల నాయకుల ఆందోళన మధ్య లబ్ధిదారులకు చెక్కుల పంపిణీకార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల యాదిలో రక్తదాన శిబిరంపట్ల విశేష స్పందన

**- రక్త దాతలే ప్రాణదాతలు**

**- డీసీపీ రాజమహేంద్రనాయక్**

*జనగామ టౌన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



త్యాగానికి ప్రతీకైన రక్తదానం చేసే దాతలు అందరూ ప్రాణదాతలని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం ఉదయం వెస్ట్‌జోన్ వరంగల్ పోలీస్ కమిషనరేట్, జనగామ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ, జనగామ రక్తనిధి సంయుక్త ఆధ్వర్యంలో జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో డీసీపీ రాజమహేంద్రనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని తానే స్వయంగా రక్తదానం చేసి శిబిరం ప్రారంభించారు. శిబిరంలో ఏసీపీ పార్థసారథి, జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, నర్మెట సీఐ అబ్బయ్య, బచ్చన్నపేట ఎస్ఐ హమీద్, స్థానిక ఎస్ఐలు రాజేష్, చెన్నకేశవులు, శ్వేత పలువురు పోలీసు సిబ్బంది, యువజనులు, పౌరులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొని 221యూనిట్ల రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు స్థానిక ఏసీపీ పార్థసారథి అధ్యక్షత వహించగా స్టేషన్‌హౌస్ ఆఫీసర్ పి.దామోదర్‌రెడ్డి స్వాగతం తెలిపారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ 1960నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తు ఈసందర్భంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఒకరు రక్తదానం చేయడం వల్ల సుమారు ఐదుగురు అవసరార్థులను ఆదుకోవచ్చునని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యవంతులు ఉండడమే కాకుండా తద్వారా లభించే శారీరక ఫలితాల గురించి డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి, కన్న పరశురాములు, జనగామ బ్లడ్‌బ్యాంక్ వైద్యాధికారులు డాక్టర్ పి.కరుణాకర్‌రాజు, ఎం.దివ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐలు భరత్, శ్వేత, హమీద్, రెడ్‌క్రాస్ లయన్స్‌క్లబ్‌ల నాయకులు, పురప్రముఖులు కృష్ణజీవన్ బజాజ్, శ్రీరాం శ్రీనివాస్, జక్కుల వేణుమాధవ్, శ్రీనివాస్‌రెడ్డి, లోకమంత్‌రెడ్డి, బైరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## గురుకులలో ఇంగ్లీష్ జెఎల్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :*
మైనార్టీ గురుకుల బాలికల కళాశాల స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిన జూనియర్ కలెక్చరర్ (జెఎల్) - ఇంగ్లీష్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బి.రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల కళాశాల స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్-ఇంగ్లీష్ ఉద్యోగ నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లో 50శాతం మార్కులతో పీజీ పూర్తిచేసి బీఎడ్ అర్హత కలిగి 44సంవత్సరాల వయసులోపు ఉండి బోధనలో మూడుసంవత్సరాల అనుభవం కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనగామ జిల్లాకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్హతలు, నియమ నిబంధనలకు సంబంధించిన వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. దరఖాస్తులను ఈనెల 30వ తేదీన సాయంత్రం 4.30గంటల లోపు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం రూం నెంబర్ ఎఫ్-25లో అందచేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9951933034 / 9059679793 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

*దేవరుప్పుల, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం మన్‌పహాడ్, దేవునిగుట్ట తండా, ఠూర్పుతండా గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై ప్రారంభించఆరు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా సీఎం కృషిచేస్తున్నారని, రైతుల బాగుకోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500లుబోనస్ ఇస్తుందన్నారు. ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ, నేడు ఏకకాలంలో రెండులక్షలు రుణమాఫీచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.





## సరైన పాటరాక బహిరంగ వేలంపాట వాయిదా

*పాలకుర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కొబ్బరికాయలు, పూజాసామాగ్రి అభిషేకం, వాహనపూజ సామాగ్రి మినహాయించి తలనీలాలు, కొబ్బరిచిప్పలు పోగుచేసుకునే హక్కు లైసెన్స్ కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం శుక్రవారం ఆర్‌జేసీ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం హైదరాబాద్‌లో నిర్వహించగా సరైన పాట రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆలయ ఈవో మోహన్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వెంకటయ్య, బోనగిరి అశోక్, ఓం ప్రకాష్, రమేష్ దేవాదాయ సిబ్బంది, టెండర్‌దారులు పాల్గొన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

*పాలకుర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో గిరిజన ఐక్యవేదిక అధ్యక్షులు జరుపుల బాలునాయక్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు ధరావత్ యాకు నాయక్ శుక్రవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు (శనివారం) ఉదయం 11గంటలకు పాలకుర్తి చౌరస్తాలో గిరిజన యువకుడు లకావత్ శ్రీను మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని, నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల నుంచి ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని శ్రీను కుటుంబానికి అండగా ఉండాలన్నారు. ధర్నాకు మాజీమంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీలు మధుసూదనచారి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తదితరులు హాజరవుతారని, మహా ధర్నాను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో బానోతు మహేందర్‌నాయక్, ధరావత్ బాలునాయక్, లావుడ్య దేవేందర్‌నాయక్, లకావత్ సుధాకర్‌నాయక్, బోడ గోవర్ధన్‌నాయక్, గుగులోతు వాసునాయక్, లావుడ్య నేపాల్‌నాయక్, లకావత్ వెంకటన నాయక్ పాల్గొన్నారు.

## ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

*చిల్పూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలం చిన్నపెండ్యాల గ్రామంలో భాస్కుల ఎల్లయ్య మరణించగా ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, పోలాపెల్లి రంజిత్‌రెడ్డి, నమ్మయ్య,ఇల్లందుల విజయ్, వెంకటస్వామి, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మనువాద ఫాసిస్ట్ శక్తుల వల్ల ప్రజాస్వామ్యానికి పొంచి ఉన్న ముప్పు

నర్సంపేట, అక్టోబర్ 25, (ప్రభాతవార్త)

మనువాద ఫాసిస్టు శక్తుల వల్ల దేశ ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందని, కార్పొరేట్, పెట్టుబడిదారి శక్తులు కొనసాగిస్తున్నన్న పాలనలో, సమస్త హక్కులను ప్రజలు కోల్పోతున్నారని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ టైగర్, ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాల్లో భాగంగా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశ వ్యవస్థను, కమ్యూనిస్టు ఉద్యమ స్థితిగతులను సమగ్రంగా



అధ్యాయనం చేసిన ఓంకార్ నూటికి 93 శాతం ఉన్న బహుజనులు రాజ్యాధి కారంలోకి రావాలని బూర్జువా పార్టీ ప్రజలకు ప్రత్యామ్నాయం కాకూడదని, వర్గ వ్యవస్థలో భాగమే కుల వ్యవస్థ ఉందని ఆదివాసి గిరిజనులకు స్వయంపాలన కల్పించాలని తను జీవించి ఉన్నంతకాలం పోరాడాడన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తి నేటికి అనుసరనీయమన్నారు. ఈ నెల 27న నర్సంపేటలో ఓంకార్ వర్ధంతి సభ ఎంసిపిఐ(యు) కార్యాలయం ఆవరణంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సభకు పార్టీ కార్య కర్తలు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, గ్రామ పార్టీ కార్యదర్శి అనుముల రమేష్, కందికొండ సాంబయ్య, ఆకుల రాజేందర్, కేశెట్టి అనసూర్య, కొప్పుల సమ్మక్క, వక్కల రాజమౌళి, దానం రాజయ్య, మొలుగూరి ఐలయ్య, గుర్రం రవి, కేశెట్టి సూరయ్య, అల్లం నర్సయ్య, కేశెట్టి శ్రీనివాస్, న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఆకుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## చేతిపంపుల మరమమత్తులపై అవగాహన సదస్సు

చెన్నారావుపేట, అక్టోబర్ 25, (ప్రభాతవార్త)




చేతి పంపుల మరమ్మత్తులపై సంబంధిత సిబ్బందికి శుక్రవారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన మంచినీటి సహాయకుల శిక్షణలో భాగంగా చేతి పంపుల మరమ్మత్తు నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ వరంగల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి కొన్ని ఆవాస ప్రాంతాలు గిరిజన తండాలు గ్రామాల్లో చేతి పంపుల వినియోగం ఉందన్నారు. ఎక్కడైనా పాడైపోయిన పనిచేయకుండా ఉన్నటువంటి చేతి పంపులను తక్షణమే గుర్తించాలన్నారు. వాటిని ప్రాథమికంగా మరమ్మత్తులు చేస్తే ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఇందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ డిప్యూటీ ఇంజనీర్ దేవేందర్‌రెడ్డి, స్థానిక ఏఈ రణధీర్, గ్రిడ్ ఏఈ వంశీ, ఎంపివో శ్రీధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలకు ఊపిరి మద్దికాయల ఓంకార్

దుగ్గొండి, అక్టోబర్ 25, (ప్రభాతవార్త)

ఉద్యమాలకు ఊపిరి మద్దికాలయ ఓంకార్ అని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో శుక్రవారం స్వర్గీయ మాజీ నర్సంపేట ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజా సమస్యలపై పరిష్కారమే ఏకైక మార్గంగా ప్రజా ఉద్యమాలను నిర్మించి పేద ప్రజల హృదయాల్లో ఉద్యమాల ఊపిరిగా చిరస్థాయిగా నిలిచిన అమరజీవి ఓంకార్ అన్నారు. సమసమాజ నిర్మాణం కోసం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాటాలు చేశారన్నారు. అసెంబ్లీ వేదికగా పాలక ప్రభుత్వాలను ప్రశ్నించి పరిష్కార మార్గాలను చూపిన కమ్యూనిస్టు మహానేత ఓంకార్ అన్నారు. శ్రమజీవుల ఆదివాసీ హక్కుల సాధన కోసం అహర్నిశలు పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగటి మల్లికార్జున్, బుడిమే సురేందర్, కుమారస్వామి, సతీష్, రాజు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## చిల్లర వ్యాపారుస్తులపై తగిన చర్యలు తీసుకోవాలి

నెక్కొండ, అక్టోబర్ 25, (ప్రభాతవార్త)



వ్యవసాయ మార్కెట్ కమిటీ నెక్కొండ ప్రకటిత ప్రాంతములో కొందరు చిల్లర వ్యారస్తులు మార్కెట్ కమిటీ లైసెన్స్ లేకుండా రైతుల యొక్క వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయుచున్నట్లుగా తెలియవచ్చినది అని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ కృష్ణ మీనన్ తెలిపారు. ఇట్టి కొనుగోల్లు మార్కెట్ కమిటీ చట్టమునకు పూర్తి విరుద్ధము. ఈ విధముగా రైతుల వద్ద కొనుగోలు చేయుచున్న చిల్లర వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకోబడునని అన్నారు. మరియు రైతు సోదరులకు తెలియపరుచునది ఏమనగా గ్రామాలలో వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయు మధ్య దళారులకు మీ వ్యవసాయ ఉత్పత్తులను అమ్మి మోసపోకూడదని తెలియజేయుచున్నాము. మార్కెట్ కమిటీ పరిధిలో గల గ్రామాలలో రైతుల వద్ద వారి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయు చిల్లర వ్యాపారులపై తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల చట్టము 1966చ, 7(1) ప్రకారం తీసుకోబడు చర్యలకు బాధ్యులగుదురని తెలియజేశారు.

## బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘన సన్మానం

నెక్కొండ, అక్టోబర్ 25, (ప్రభాతవార్త)



బదిలీపై వెళ్లిన వైద్య ఉద్యోగులకు స్థానిక అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘన సన్మానం నిర్వహించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలను వైద్యాధికారి అరుణ్‌కుమార్ ఫార్మసిస్టు శ్రీనివాసచారిలు ఖానాపురంకు సూపర్వైజర్ రాజు, మేడపల్లికి మరో సూపర్‌వైజర్ మనోజ పదోన్నతిపై దుగ్గొండికి ఏఎన్ఎం వినోద గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లారు. కాగా వారందరికీ వైద్యాధికారిణి డాక్టర్ అర్చన ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒక్కడ పనిచేసిన సేవలను గుర్తు చేసుకొని సంతోషించారు. ప్రజలతో మమేకమై సమర్ధవంతంగా పనిచేసినప్పుడే ఉద్యోగులకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్రవంతి, సుధా, స్టాఫ్ నర్సు సునీత, సూపర్వైజర్ రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డి సిబ్బంది దివ్య, సుజాత, ప్రభ, పద్మ, కరుణ, ప్రవళిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ నిరసన వ్యక్తం చేయాలనడం హాస్యాస్పదం

నర్సంపేట, అక్టోబర్ 25, (ప్రభాతవార్త)

ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిరసన వ్యక్తం చేయాలనడం హాస్యాస్పదమని ఓబీసీ జిల్లా చైర్మన్ ఒర్సు తిరుపతి మాట్లాడుతూ కేటీఆర్ కేసిఆర్‌లు కలిసి ఉద్యమకారులను అనేక ఇబ్బందులకు గురి చేసి ఇప్పుడు ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడానికి ఉద్యమకారులు ప్రభుత్వ ఉద్యోగులు నిరుద్యోగులు మాజీ ప్రజాప్రతినిధులు అందరు కలిసికట్టుగా తిరుగుబాటు చేయాలనడం కేటీఆర్ దగాకోరు తనానికి నిదర్శనమే. కేటిఆర్, కేసిఆర్‌లు తండ్రి కొడుకులు కలిసి ప్రశాంతంగా అనేక ఏండ్ల నుండి నిరసన వ్యక్తం చేసే ధర్నా ఎత్తివేసి ఉద్యమాలు చేయకుండా అడ్డుకున్న వారు అదే ప్రాంతంలో ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. ఎప్పటికైనా ఉద్యమకారులు తగిన గుణపాఠం చెప్పినప్పటికి బుద్దిలేకుండా వ్యవహరిస్తున్నారు. ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక ఇబ్బందులకు గురి చేసి పదేండ్ల కాలంలో వారిపై పోలీసు కేసులు పెట్టి వాటిని రద్దు చేయడంలో కూడా ఏమాత్రం శ్రద్ధ చూపలేదని ఇప్పుడు తెలంగాణ ఉద్యమకారులు ఎర్రజెండా పార్టీలు ప్రజాగాయక సంఘాలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని పిలుపునివ్వడం ఏమిటన్నారు. పదేళ్ళ తెలంగాణను పాలించిన కేసీఆర్ ఏమి చేశాడో ముందు కేటిఆర్ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నను, ప్రతి ఉద్యమకారున్ని హరిగోసపెట్టి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని పిలుపు ఇవ్వడం ఆయన అవివేకానికి నిదర్శనం. ప్రతి ఉద్యమకారుడు తెలంగాణ పదేండ్ల పాలనలో వంచనకు గురయ్యారని వారికి ఎలాంటి లాభం



చేకూరలేదు. వారికి ఇస్తానన్న డబ్బులు గానీ 250 గజాల భూమి గానీ ఇవ్వలేదని నర్సంపేటలో ఎలక్షన్ మూమెంట్లో ఉద్యమకారులకు డబ్బులు ఇవ్వాలని కోట్ల రూపాలు ఇచ్చి వాపోస్ తీసుకున్న సంఘటనలు ఉద్యమకారులు మరిచిపోలేదని ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరు కేటీఆర్ జందానీతిని అర్థం చేసుకోవాలి ఉద్యమకారులు నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు కూడా తిరుగుబాటు చేయాలని చెప్పడం ఆయన దగాకోరుతనానికి నిదర్శనం దీనిని ప్రతి ఒక్కరు గమనించి తిరుగుబాటు చేసి తండ్రి కొడుకులు ఇంటిదారి పట్టించిన బుద్ది లేకుండా వ్యవహరించడం ఏమిటన్నారు.

## ఉద్యమకారుల మీడియా అధికార ప్రతినిధిగా యాదగిరి

చెన్నారావుపేట, అక్టోబర్ 25, (ప్రభాతవార్త)



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా చెన్నారావుపేట గ్రామానికి చెందిన నర్మెట్ట యాదగిరి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కీమ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డిలు ఈ మేరకు నియామకపు ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ఉద్యమకారుల సహకారం ప్రోత్సాహంతో తాను ఈ స్థాయికి వచ్చానన్నారు. ఉద్యమకారుల కోసం తనవంతు కృషి ఉంటుందన్నారు. కాగా తన ఎన్నికకు సహకరించిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# లాభాల వాటా, దీపావళి బోనస్ చీట్టీలు అందజేయాలి

భూపాలపల్లి, అక్టోబర్25, ప్రభాతవార్త

సింగరేణి యాజమాన్యం నూతన పద్దతులకు తెరలేపుతుందని, లాభాల వాటా, దీపావళి బోనస్ చిట్టీలను గతంలో మాదిరిగా అందజేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గని ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ గతంలో లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లింపు సమయంలో ప్రతి కార్మికునికి చిట్టీలను అందజేయటం వలన వివరాలు తెలిసేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీపావళి బోనస్‌ను జాతీయ కార్మిక సంఘాల అగ్రిమెంట్ ప్రకారం కార్మికుల అకౌంట్‌లలో జమచేయగా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విడుదల చేసినట్లు ప్రకటన చేయటం సరికాదన్నారు. అదే విధంగా సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంను సాధించినందుకు ప్రతి ఏటా లాభాల వాటాను అందజేస్తుండగా అందుకు సంబందించిన వివరాల చిట్టీలను ఎందుకు ఇవ్వటం లేదన్నారు. ఇదిలా ఉండగా దీపావళి పండుగ సందర్భంగా కార్మిక కుటుంబాలకు స్వీట్లు అందజేయాలని కంపేటి రాజయ్య కోరారు. నాయకులు రాములు, నారాయణ, ప్రసాద్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## పిడిఎస్‌యు కరపత్రం విడుదల

భూపాలపల్లి, అక్టోబర్25, ప్రభాతవార్త



ప్రగతిశీల ప్రజాస్వామిక విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే బహిరంగ సభ పోస్టర్‌ను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి మండల యుగేందర్, చందా లక్ష్మీనారాయణ, కర్నాటకపు సమ్మయ్య, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, వి లక్ష్మణ్, దారకొండ శంకర్, యాస నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టుల వితరణ

గణపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 135 మంది విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో టై, బెల్టులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి బంగారు భవిష్యత్తును ఏర్పరుచు కోవాలని విద్యార్థులకు సూచించారు. శుక్రవారం తెలంగాణ ఆల్ పెన్షనర్ అండ్ రిటైర్డ్ పర్సన్ జిల్లా అసోసియేషన్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు బరిగెల సుదర్శన్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని 135 మంది విద్యార్థులకు టై, బెల్ట్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో ఊరగొండ ఉప్పలయ్య విద్యార్థులకు టై,బెల్ట్ అందజేసి మాట్లాడారు. తెలంగాణ ఆల్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా బాధ్యులకు సామాజిక సేవతో పాటు, విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఇటీవల ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన ఉప్పలయ్యకు అసోసియేషన్ బాధ్యులు, ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దేసే సతీష్ కుమార్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పుప్పాల రామారావు, ఉపాధ్యాయులు కుమారస్వామి, దేవేంద్ర, జలేందర్, శ్రీధర్, చంద్రమౌళి, స్వర్ణలత పాల్గొన్నారు.

## నాథ్ సంకేత్ పత్తి పంట ప్రదర్శన

కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలో నాథ్ బయో-జీన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో బొమ్మన వెంకటస్వామి పత్తి పంటల్లోని నాథ్ సంకేత్ బిజి-2 పత్తి రకంపై రైతులతో పంట ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి మేనేజరన నాంపల్లి తిరుపతి గారు మాట్లాడుతూ ఈ నాథ్ సంకేత్ బిజి-2 హైబ్రిడ్ పత్తి గులాబీ రంగు పురుగు మరియు రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా తట్టుకొని పంట కాపుకు వస్తుందని ఈ పత్తి పంట వేస్తే రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొంది లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కంపెనీ డిస్ట్రిబ్యూటరన బొమ్మ సమ్మిరెడ్డి డీలర్లు నిడిగొండ చెన్నకేశవ్, ఎండి షఫీ మరియు కంపెనీ ప్రతినిధులు ఎంఏ ఇప్పలపల్లి దేవేందర్ ఎస్ఎఫ్ఏ వెంకటేష్ పాల్గొన్నారు.




## సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించుటకు చర్యలు...!

-బీసీ సంక్షేమ శాఖ అధికారిని శైలజ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త



సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామని బీసీ సంక్షేమ శాఖ అధికారిని శైలజ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో గల ఛాంబర్లో వివిధ కులస్తులతో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నెల రెండవ తేదిన హనుమకొండ కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులు ప్రజా సంఘాలతో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ సమావేశం నిర్వహిస్తున్నారని కులాల సామాజిక వర్గాల వారితో సర్వేపై వారి వారి కులాలతో సమస్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. సమస్యలతో కూడిన వినతి పత్రాలు కమిషన్కు అందజేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మేట్ ద్వారా దరఖాస్తు చేయాలని ఒక్కొక్కరు 6 సెట్లతో పాటు అప్పుడే విట్ 20 రూపాయలు నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్‌పై సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల కులాలు ప్రజాప్రతినిధులు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థి సంఘ నాయకుడి కుటుంబానికి ఆర్థిక సాయం

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యానికి గురై ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుదారి సరోవరం శాస్త్రి మృతి చెందాడు. అతని కుటుంబాన్ని భూపాలపల్లి కాంగ్రెస్ నాయకులు పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మంచి లక్షణాలున్న యువజన నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య గౌడ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, కురుమిళ్ల శ్రీనివాస్ రజిత, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, జవహర్ బాల్మంచ్ జిల్లా చైర్మనన బట్టు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.




## కేటికే 5వ గని ఆవరణలో స్వీట్లు పంపిణీ

భూపాలపల్లి, అక్టోబర్25, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించిన సందర్భంగా కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు స్వీటు బాక్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి ఎం జాన్సన్, సంక్షేమాధికారి సందీప్‌కుమార్, ఎం రమేష్, ఫిట్ ఇంజనీర్ కల్లీ రమేష్, జీ శ్రీనివాస్, బాబు, విక్రమ్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఫిట్ కార్యదర్శులు దొర్నాల తిరుపతి, గట్టు రాజు, ఆలయ కమిటీ చైర్మన్ బి రాయమల్లు, ఆనంద్‌బాబు, కమిటీ మెంబర్లు ఎం శ్రీనివాస్, స్వామి, సాగర్, భీమేష్, సుందర్, కళ్యాణ్, వినయ్, రాజయ్య, వెంకటేశ్వర్లు, అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం

-10 రోజుల నుండి వృధాగా పోతున్న నీరు

గణపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలంలో మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్నప్పటికి అధికారులు మరమ్మత్తుల చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. గణపురం మండలంలోని గణపురం-వెల్తుర్లపల్లి ప్రధాన రహదారి పక్కన పెద్దమ్మ కుంట సమీపంలో గత వారం రోజుల క్రితం మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజ్ కావడంతో నీరు వృధాగా పోతుంది. గమనించిన స్థానికులు స్థానిక అధికారులకు తెలియజేసినప్పటికి ఎలాంటి స్పందన లేకపోవడంతో అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు నీరు వృధా అవుతుందని అధికారులకు తెలియజేసినప్పటికి మరమ్మత్తులు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్లైన్ లీకేజ్ మరమ్మతులు చేపట్టి నీరు వృధా కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



# మానుకోట అభివృద్ధి ప్రదాత మురళినాయక్

**-జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్‌రామరాజు**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్25,ప్రభాతవార్త: మహబూబాబాద్ నియోజకవర్గ ప్రధాత ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్‌రామరాజు అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు ఫొటోను బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా హైద్రాబాద్‌లో మకాం వేసి



ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి నియోజవకర్గ అభివృద్ధిపై చర్చించారన్నారు. రానున్న రోజుల్లో మానుకోటకు మహార్ధశ పట్టనుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మురళినాయక్‌పై కొందరు అక్కసుతో విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మానుకోట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య, వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్, నాయకులు వెంకట్‌రెడ్డి, సాయికిరణ్‌నేత, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ

మహబూబాబాద్ రూరల్,అక్టోబర్25,ప్రభాతవార్త:



మండలంలోని ఈదులపూసపల్లి ఉన్నత పాఠశాలలో దూపటి వినయ్ సహకారంతో అందిచిన స్పోర్ట్స్ దుస్తులను శుక్రవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువు జీవితంలో ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యం అన్నారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే వారి భవిష్యత్తు చురుగ్గా ఉంటుందన్నారు. గ్రేమ్స్ ప్రాక్టీస్ చేయడానికి దుస్తులు కావాలని అడిగినవెంటనే ఆలోచించకుండా నాలుగు టీంలకు స్పోర్ట్స్ దుస్తులను అందించినందుకు దుపటి వినయ్‌తో పాటు, పాఠశాల యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాకుండా పాఠశాలకు మరుగుదొడ్లు, ప్రహరిగోడకు నిధులు కేటాయిస్తానని అన్నారు. పట్టణ అధ్యక్షుడు అంజయ్య, వార్డు కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి, గిరిబాబు, శ్రీపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

కురవి,అక్టోబర్25,ప్రభాతవార్త:




ప్రజల నుండి వచ్చే వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. శుక్రవారం కురవి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా ఎస్పి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్ కేసులు పరిష్కరించాలన్నారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగేవిధంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎస్పి వెంట రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై సతీష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కురవి,అక్టోబర్25,ప్రభాతవార్త:



కళ్యాణలక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల పిల్లల కళ్యాణం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులకు కళ్యాణలక్ష్మి వరం లాంటిదన్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన 39మందికి, సీరోలు మండలానికి చెందిన 13మందికి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరభద్రంగౌడ్, నారాయణ రాజేంద్రకుమార్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

– కాగా అనంతరం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిలో చైతన్యం తీసుకరావాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పనిచేసే కార్యకర్తలను కాపాడుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, రాజేంద్రకుమార్, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, వీరభద్రం, ధైద వీరన్న, లక్ష్మియ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే మురళినాయక్**

మహబూబాబాద్,అక్టోబర్25,ప్రభాతవార్త:



కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. మొత్తం 33మంది లబ్ధిదారులకు రూ.33లక్షల 3వేల 828రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టకంటి రాంరెడ్డి, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీలను సకాలంలో నమోదు చేయాలి

**-సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్25,ప్రభాతవార్త:



గర్భిణీ స్త్రీలను సకాలంలో నమోదు చేయాలని సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని హౌజింగ్‌బోర్డ్‌కాలనీ, రామన్నపేట కాలనీ, సబ్‌సెంటర్, బెస్తబజార్ యుపిఎస్సి సెంటర్‌లను ఫ్రైడే డ్రైడే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను సకాలంలో నమోదుచేసి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి టీకాలు వేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ తేదిని తెలియజేయాలని, నార్మల్ డెలివరీ అయ్యేవిధంగా చూడాలన్నారు. ఆ తర్వాత శిశువుకు టీకాలు అందించాలన్నారు. అదేవిధంగా మురుగు కాలువలో తిమోపాస్ బ్లీచింగ్ ఫౌడర్ చల్లించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మమత, అంగన్వాడి టీచర్ హేమ, ఆశాలు జనని, ప్రజలు పాల్గొన్నారు.

## డిటివోను కలసిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులు

**-జిల్లా అధ్యక్షుడు లావుడ్య మనోహర్**

మహబూబాబాద్,అక్టోబర్25,ప్రభాతవార్త:



ఇటీవల మహబూబాబాద్ జిల్లా డిటివోగా బాధ్యతలు స్వీకరించిన బి.భద్రునాయక్‌ను శుక్రవారం తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా లావుడ్య మనోహర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి వాహనాన్ని నడిపే వారు హెల్మెట్ ధరించేలా చూడాలని, వాహన ప్రమాధాలు తగ్గేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రతి ఒక్క వాహనదారునికి లైసెన్స్ ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు, సంయుక్త కార్యదర్శి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి పెద్దపీట

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

మరిపెడ,అక్టోబర్25,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం బస్టాండ్ ఆవరణలో సిసిరోడ్లను పరిశీలించి అనంతరం మాకుల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేశాయన్నారు. డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నావంతు కృషిచేస్తానన్నారు. నియోజకవర్గంలో సుమారు 2కోట్లతో సీసీ రోడ్లు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యుగంధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, తాజుద్దిన్, అప్జల్, శ్రీనివాస్‌రెడ్డి, రాంలాల్, శ్రీధర్‌రెడ్డి, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, విజయనాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్ధి శ్రీపాల్‌రెడ్డిని గెలిపిద్దాం

బయ్యారం,అక్టోబర్25,ప్రభాతవార్తం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ కోరారు. శుక్రవారం మండలంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర, బాలికల, కేజీబివి, ప్రభుత్వ జూనియర్ కళాశాల తదితర పాఠశాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారం 19ని పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో రామా రావు, మోహన్‌నాయక్, శ్రీనివాస్, గాయత్రి, రమేష్, వృద్ధి రాజు, సునిత, రామారావు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తో అన్ని వర్గాలకు న్యాయం

**లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ :**

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే**



చిన్నగూడూరు,అక్టోబర్25,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, సిఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అన్నారు. ఎన్నికలు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. రైతులందరికి 2లక్షల రుణమాఫీ జరుగుతుందని అందులో సమస్యలుంటే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మహబూబ్‌అలీ, మండల ప్రత్యేక అధికారి రామారావులు పాల్గొన్నారు.

కాగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటిలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరుచాలన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ కోసం పనిచేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, నగేష్, బిక్కు, కిరణ్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా అనంతరం మండలంలోని జయ్యారం గ్రామంలో ఆర్టీసి వారు బస్సు సర్వీసు ఏర్పాటు చేయగా జెండా ఊపి ప్రారంభించారు.




## తహశీల్దార్ విధులకు అటంకం కలిగించిన

**వ్యక్తిపై కేసు నమోదు,రిమాండ్ : ఎస్సై చిర్రరమేష్‌బాబు**

నెల్లికుదురు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

అక్రమ ఇసుకను రవాణాను అరికట్టెందుకు ఆకేరువాగు పరిసర ప్రాంతానికి రెవిన్యు సిబ్బంది వెళ్ళగా వారిపై మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన జెల్ల యాకయ్య దురుసుగా ప్రవర్తించడంతోపాటు అమర్యాధగా మాట్లాడటంతో సిబ్బంది ఇచ్చిన తహశీల్దార్‌కు ఇచ్చిన సమాచారం మేరకు స్వయంగా తహశీల్దార్ ఆకేరువాగు పరిసర ప్రాంతంలోని రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఆపినందుకు సిబ్బందితో ప్రవర్తించిన విధంగానే తహశీల్దార్‌పై ప్రవర్తనతోపాటు దుర్భాషలాడరని తహశీల్దార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసి జెల్ల యాకయ్యను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## పంటలకు ప్రభుత్వమే మద్ధతుధర ప్రకటించాలి

చిన్నగూడూరు,అక్టోబర్25,ప్రభాతవార్త



రైతాంగం పండించిన పంటలకు ప్రభుత్వమే మద్ధతుధర ప్రకటించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సంబందిత వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దారుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎం.ఎస్ స్వామినాథన్ సిఫారసు మేరకు ప్రభుత్వమే మద్ధతు ధర నిర్ణయించి విస్తృతంగా కొనుగోలు చేయాలని కోరారు. మార్కెట్ దోపిడిని అరికట్టాలన్నారు. తడిసిన పత్తి, వరి, మొక్కజోన్న తదితర పంటలను కొనుగోలు చేయాలన్నారు. రైతులకు టార్పలిన్‌లు ఉచితంగా సరఫరా చేయాలన్నారు. రైతుభరోసా కింద ఖరీఫ్, రబికి కలిపి రూ.15వేలు రైతుల ఖాతాల్లో వేయాలన్నారు. వ్యవసాయ కార్మికులకు 58 సంవత్సరాలు నిండిన వారికి రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు ఉచితంగా అందజేయాలన్నారు. పాపారావు, గౌస్, వెంకన్న, రామ్మూర్తి, రామనర్సయ్య, రాజయ్య పాల్గొన్నారు.

## లింక్‌ద్వార మోస పోయిన బాదితుడు పిర్యాదు

నర్సింహులపేట,అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి వేణు హైద్రబాద్‌లో ఉద్యోగం చేస్తున్న క్రమంలో అతనికి టెలిగ్రామ్‌లో ఓ కంపెణీకి సంబంధించిన లింక్ రావడంతో ఓపెన్ చేశాడు.ఆ కంపెణీలో పెట్టుబడులు పెడితే లాభాలు వస్తాయని ఆశ చూపడంతో రూ.7లక్షల 69వేల 3వందలు పెట్టుబడిపెట్టి మోస పోవడంతో బాధితుడు సైబర్‌క్రైంకు పోన్‌ద్వార పిర్యాదు చేయడంతో ఒక్క 5లక్షల 30వేలను హోల్డులో ఉంచినట్లు బాదితుడు వేణు శుక్రవారం స్దానిక పోలీస్‌స్టేషన్లో పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

## విద్యార్థులు, యువత సక్రమైన మార్గంలో పయనించాలి

గార్ల, అక్టోబర్25 ప్రభాతవార్త:

విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటు క్రమశిక్షణతో, సక్రమైన మార్గంలో పయనిస్తు విద్యనభసించి బంగారుభవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని జిల్లా ఇంటర్‌మీడియెట్ విద్యాశాఖాధికారి మదార్ అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఐవి రాజకుమారి అద్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదసులో ఆయన పాల్గొని మాట్లాడారు. అవగాహన లోపంతో తెలిసి తెలియక చెడువ్యసనాలు డ్రగ్స్, మత్తుపదార్థాలైన గంజాయి, కుకాన్, హెరాయిన్, వంటి మాదకద్రవ్యాలకు లోనై తమ ఉజ్వలభవిష్యత్‌ను చేతులారా నాశనం చేసుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అద్యాపకులు లక్మాలాల్, వేముల రవీందర్, జోగ్యానాయక్, గొడుగు సోమన్న, ప్రసాదరావు, రాంబాబు, డాక్టర్ శ్రీనివాసరావు, సుజాత, స్రవంతి, సంధ్య, అంబేద్కర్, విద్యార్థులు, తదితరులున్నారు.

## అత్యాచారాలు చేసే వారిని కఠినంగా శిక్షించాలి

తొర్రూరు,అక్టోబర్ 25,ప్రభాతవార్త



దేశ వ్యాప్తంగా ఎక్కడో ఒకచోట అభం శుభం ఎరుగని చిన్నారి వాలికలపై అత్యచారాలు జరగడం నిత్యకృత్యం అయ్యాయని,వీటిని వెంటనే చరమగీతం పాడాలని,ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నవారు ఏ స్థాయిలో ఉన్నా,వారిని కఠినంగా శిక్షించాలని చిల్డ్రన్స్ రైట్స్,ప్రోటెక్షన్ ఫోరమ్ జిల్లా ఇంచార్జీ,సామాజికవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య సమాజాన్ని పట్టి పీడిస్తూ,సమాజ పురోభివృద్ధికి గొడ్డలిపెట్టులా మారినందున ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని,బాధ్యతాయుతంగా ప్రవర్తించి,ఇలాంటి సంఘటనలు జరగకుండా అడ్డుకున్నప్పుడే ఈ సమస్య పరిష్కారం అవుతుందని సూచించారు.సమాజంలో జరుగుతున్న ఇలాంటి దుర్ఘటనల వల్ల ఆడపిల్లలకు జన్మనివ్వాలంటే ప్రతి తల్లిదండ్రులు భయపడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే సమాజంలో స్త్రీల శాతం తగ్గి,పురుషుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో కొన్ని కులాలలోని వరుడికి వధువు దొరకనందున ఇరువురి ఇష్టంతో ఇతర కుల మతాల వధువును వివాహం చేసుకోవల్సి రావడం వలన పటిష్ఠమైన, సాంప్రదాయబద్ధమైన ప్రాచీన భారతీయ సంస్కృతి నర్వీర్యం అయ్యే అవకాశం ఏర్పడుతుందని,ఆడ పిల్లల పుట్టుకకు ప్రతిబంధకంగా తయారైన ఈ సమస్య పరిష్కారానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

## క్షయవ్యాధి నివారణకు ప్రతిఒక్కరు సహకరించాలి

గార్ల, అక్టోబర్25 ప్రభాతవార్త:



గాలి ద్వారా వ్యాప్తిచెందే క్షయ(టిబి) వ్యాధి ప్రాణాంత కరమైనది, నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని సిహెచ్‌సి, ముల్కనూరు పిహెచ్‌సి పరిధిలో దగ్గుతో బాధపడుతున్న 40మంది అనుమానితుల నుండి తెమడను సేకరించి టిబి పరీక్షలకు పంపించడం జరిగింది. ఈసందర్భంగా వైద్యులు డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతు వ్యాధి ఉన్నవారు తుమ్మిన, ఉమ్మిన, దగ్గిన గాలిద్వారా ఇతరులకు సోకుతుందని, వ్యాధి నిరోదకశక్తి తక్కువ ఉన్నవారికి తొందరగా సోకుతుందన్నారు. తొలిదశలోనే టిబిని గుర్తించి సత్వర వైద్యం అందించిన ఉపశమనం కలుగుతుందని, లేదంటే ఈవ్యాధి సోకి ఊపిరితిత్తులను నాశనం చేయడంతో ప్రాణాంతరకమైన వ్యాధి అని, వ్యాధిగ్రస్తులకు దగ్గు, కఫంపడటం, ఆకలిమందగించడం, నిద్రలేమి, బరువుతగ్గడం, రోజుసాయంత్రం పూట జ్వరం రావడం, కఫంతో రక్తం పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయని, ప్రాధమిక దశలోనే గుర్తించి సత్వరం వైద్యం అందించడంతో ఉపసమనం కలుగుతుందన్నారు. రోగులు మంచిపోషక ఆహారం తీసుకోవాలని, చేతులు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దగ్గుతున్నప్పుడు మొచేతి, చేతిరుమాలు అడ్డుగా పెట్టుకోవాలని, వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిర్మూలనకు ప్రతిఒక్కరు వైద్యులతో సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఈఓ ఇస్మాయిల్‌బేగ్, సూపర్‌వైజర్ జయరాం, హెల్త్ సూపర్‌వైజర్ ఎల్‌టి రత్నాకర్, ఏఎన్‌ఎం, ఆశాకార్యకర్తలు, తదితరులున్నారు.

## పర్యవరణాన్ని పరిరక్షించుకోవాలి

నెల్లికుదురు,అక్టోబర్ 25,ప్రభాతవార్త



సకల జీవుల మనుగడ సాఫిగా జరుగాలంటే ప్రకృతిలో వాతవరణ సమతుల్యత అవసరం ఎంతైనా ఉందని,పర్యవరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాద్యతని స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,ఎస్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి మర్సకట్ల అనీల్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువకేంద్ర వరంగల్,మైభారత్ జిల్లా యువజన అధికారి చింతాల అన్వేష్ ఆదేశాల మేరకు విద్యార్దులు వ్యాస రచన పోటీలు,పర్యావరణంపై ప్రతిజ్ఞ,మొక్కలు నాటడం కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం కళాశాలలో నిర్వహించిన విజేతలైన విద్యార్దులకు బహుమతి ప్రధానోత్సవంనకు మండల ప్రత్యేక అధికారి జీనుగు మరియన్న విచ్చేసి చేతుల మీదుగా వ్యాసరచనలో విజేతలైన మొదటి బహుమతిని హసీనాకు,రెండవ బహుమతిని నవీన్‌కు అందించారు.ఈ కార్యక్రమంలో బంజర యూత్ క్లబ్ అద్యక్షులు రమేష్,నవయుగ యూత్ క్లబ్ అద్యక్షులు వీరన్నలతోపాటు పలువురు యూత్‌క్లబ్ సభ్యులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,కళాశాల అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ఇనుగుర్తి,అక్టోబర్ 25,ప్రభాతవార్త

ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన పలువురి కుటుంబాలను స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్,కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి,పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వారివారి కుటుంబాలను పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబాలకు కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.పరమర్శించిన వారిలో మృతిచెందిన కాడబోయిన శ్రీను,గుజ్జునూరు ఎల్లయ్య,నాల్లం సాత్విక్,కొమ్మనబోయిన పూలమ్మ,పంతల రాజిరెడ్డి కుటుంబాలను శుక్రవారం పరమార్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి,జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్,చిన్నాల కట్టయ్య,వల్లంల మురళి,కొట్టం చరణ్,గండు అజయ్,నాల్లం సుధాకర్,కొలిపాక నారాయణ,వివిద గ్రామాల పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రైళ్ల నిలుపుదల కోసం ఎంపి సిఫారసు

కేసముద్రం,అక్టోబర్25,ప్రభాతవార్త:



కేసముద్రం రైల్వేస్టేషన్‌లో గతంలో నడిపి నిలిపివేసిన ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి కోరుతూ మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ సిఫారసు చేశారు. ఈ మేరకు సికింద్రబాద్ రైలు నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్‌తో నిర్వహించిన సమావేశంలో ఎంపి ఈ సిఫారసు చేశారు. అదేవిధంగా తాళ్లపూసపల్లి వద్ద 79వ గేట్ వద్ద అండర్పాస్ బ్యాలెన్స్ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, జూలకంటి సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

# సరైన పత్రాలు లేకుంటే వాహనాలు సీజ్

కేసముద్రం,అక్టోబర్25,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్సై మురళీధర్ రాజు అన్నారు. మండలంలోని పెనుగొండ క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తగా నడపాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని తప్పనిసరిగా వాహనాలకు నెంబర్ ప్లేట్లు, సరైన అనుమతి పత్రాలు ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. ఎలాంటి  అవాంచనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

# రైల్వేలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వద్దు

ప్రభాతవార్త- బాలసముద్రం:

రైల్వేలో రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులకు మళ్లీ ఉద్యోగాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, ప్రజా సంఘ నాయకులు జంపాల రమేష్, కాజిపేట రైల్వేస్టేషన్‌లో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. దేశవ్యాప్తంగా రైల్లే రంగంలో వివిధ జోన్‌లో ఖాళీగా ఉన్న 25వేల ఉద్యోగాల పోస్టులను భర్తీ చేసేందుకు రైల్వే బోర్డు 65 ఏళ్ల లోపు వయసు గల రిటైర్ అయిన ఉద్యోగస్తులకు సూపర్‌వైజర్స్, ట్రాక్‌మేన్‌లుగా తీసుకోవాలనుకోవడం, సర్వీసులో చివరిసారి తీసుకున్న జీతంతో సమానంతో పాటు ట్రావెల్స్ అలవెన్స్, అధికారిక టూర్ల ప్రయోజనాలు కల్పించడం, అవసరాన్ని బట్టి పదవి కాలాన్ని పెంచడం నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని, దేశంలో చాలా మంది నిరుద్యోగులు ఉద్యోగం లేక చాలా ఇబ్బందులు పడుతుంటే, వారికి ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యోగం చేసి రిటైర్డ్ అయిన వాళ్లకు మళ్లీ ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించి రైల్వేలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని తిరుపతి డిమాండ్ చేశారు.



# దీక్షను విరమించిన బిఆర్ఎస్

గూడూరు,అక్టోబర్25,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో 48గంటల పాటు  నిర్వహించిన దీక్షను శుక్రవారం విరమించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గూడూరులోని బస్టాండ్ సెంటర్‌లో రెండు రోజులుగా నిర్వహించిన ఈ ఉపవాస దీక్షను మండల పార్టీ అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి నిరసనకారులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో నూకల సురేందర్, వైస్ ఎంపిపి వీరన్న, కిషన్, సంపత్‌రావు, కటార్‌సింగ్, వెంకన్న, రమేష్, దేవెంద్రచారి, రాజారామ్, రాములు, కుమార్, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# కేజిబివి వాటర్ ప్లాంట్‌కు మరమత్తులు

గూడూరు,అక్టోబర్25,ప్రభాతవార్త:



మండలంలోని బ్రహ్మణపల్లి కేజిబివి గురుకులంలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్‌ను అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బుడిగే సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో మరామత్తులు చేపట్టి పునప్రారంభించారు. ఈ మేరకు మరమత్తులు చేసిన ఆర్వో ప్లాంటును శ్రుకవారం ఎంఈవోగా రవికుమార్, సతీష్‌గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. దీంతో పాఠశాల త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించినట్లు అయింది. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రత్యేక అధికారి సునిత, ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి

## - ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆకుల రాజేందర్

ప్రభాతవార్త- సుబేదారి:




హనుమకొండ జిల్లా టిఎన్‌జివోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం కలెక్టరేట్‌లోని టిఎన్‌జీవోస్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగుల సమస్యలపై మూడు గంటల పాటు రాష్ట్ర జేఏసీతో చర్చించి సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా కృషి చేస్తానని పేర్కొనడం అనేది ఉద్యోగులపై వారి అభిమానాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు భట్టి విక్రమార్క చైర్మన్‌గా శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ప్రత్యేక ఆహ్వానితునిగా కే.కేశరావుతో క్యాబినెట్ సభ్ కమిటీ ఏర్పాటు చేసి దాని ద్వారా ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేస్తామని పేర్కొనడం వారికి ఉద్యోగులపై గల అభిమానాన్ని తెలియజేస్తుందని అన్నారు. ప్రభుత్వం యొక్క ఆర్థిక పరిస్థితి కుదుటపడగానే తొందరలోనే ఆర్థికపరమైన సమస్యలను కూడా పరిష్కరిస్తానని, ఆర్థికేతర సమస్యలను వెంటవెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర జేఏసీకి హామి ఇవ్వడంతో ఉద్యోగుల్లో హర్షం వ్యక్తం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి గమనిస్తూ ఉద్యోగులుగా ప్రభుత్వానికి  సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు శ్యామ్‌సుందర్, సారంగపాణి, జిల్లా నేతలు రాజేష్‌ఖన్నా, రాజేశ్వర్‌రెడ్డి, రాజీవ్, అనూప్, ఎర్ర ప్రగడ, శివ, సుధాకర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా గ్రంధాలయంలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ

భీమదేవరపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :



ముల్కనూర్ ప్రజా గ్రంధాలయంలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం మహిళలకు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన గ్రామ ఉద్యోగ మహా విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ పుప్పల సంతోష్ సహకారంతో కిమ్స్ సెలూన్ అకాడమీ డైరెక్టర్ నరేష్ ఆధ్వర్యంలో రేణుక అనూష శిక్షణలో 25 మంది మహిళలకు నెలరోజుల పాటు శిక్షణ తరగతులు ఉచితంగా ఇవ్వబడుతుందని ప్రజా గ్రంధాల యాజమాన్యం సహకరిస్తుందని ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ యదులపురం తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మయ్య ములకనూరు మాజీ సర్పంచ్, మాడుగుల కొమురయ్య శిక్షణలో పాల్గొనే మహిళలు తదితరులు పాల్గొన్నారు.భీమదేవరపల్లి

# ఆర్ట్స్ కళాశాలలో డా.వెంకటస్వామి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 25 ప్రభాతవార్త :



యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం టీఎస్‌సీపీఎస్ఇయు రాష్ట్ర బాధ్యులు డా.కొలిపాక వెంకటస్వామి ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను సందర్శించి ప్రచారం చేశారు. ఉపాధ్యాయ, అధ్యాపక ఆచార్యులందరూ ఓటరుగా నమోదు చేసుకుని పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా పోరాడుతున్న టీఎస్‌సీపీఎస్ఇయు బలపర్చిన అభ్యర్థి డా.వెంకటస్వామిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సంఘ కార్యదర్శి అప్జల్, కళాశాల అధ్యాపకులు డా.తిరునహరి శేషు, డా.జుల సత్య, డా.చింతం ప్రవీణ్, డా.వావిళ్ల కుమార్, డా.ఎ.రవీందర్, డా.ఎర్రబొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 25 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమైనాయి, పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి ఈసందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో విద్యాబోధన, పరీక్షల నిర్వహణ విద్యాసంవత్సరం క్యాలెండర్ ప్రకారమే సెమిస్టర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షల నిర్వహణలోఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ప్రిన్సిపాల్ జ్యోతి పేర్కొన్నారు. ఈ పరీక్షలు నవంబరు 13వ తేదీవరకు నిర్వహించబడుతాయని, మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.



# జంతువుల గణన నిర్వహణకు సమగ్ర సమాచారాన్ని ఇవ్వాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### పశుగణన గోడప్రతుల ఆవిష్కరణ



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

పశు మరియు ఇతర జంతువుల గణన నిర్వహణకు వచ్చే సిబ్బందికి సమగ్ర సమాచారాన్ని ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో పశుగణన గోడ పత్రికను ఆవిష్కరించి 21వ అఖిల భారత పశు, ఇతర జంతువుల గణన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అఖిల భారత పశుగణన ముఖ్య ఉద్దేశ్యం మేత, పాలు, పాల ఉత్పత్తుల నాణ్యతతో పాటు స్వయం ఉపాధి కోసం పాల ఉత్పత్తి సంఘాలను ప్రోత్సహించడం, పశువుల అభివృద్ధికి ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార సేకరణదారులు ప్రతి ఇంటికి వెళ్లి పశువుల సమగ్ర సమాచారం సేకరిస్తారని అన్నారు. ఈ గణన ప్రక్రియలో గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, బాతులు, కోళ్లు, వీధి కుక్కలు మొదలగు వాటి సంఖ్య సేకరిస్తారని అన్నారు. ఈ గణన ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి దేశవ్యాప్తంగా చేపడతారని తెలిపారు. జిల్లాలో గణన సేకరణలో 56 మంది సిబ్బంది, 11 మంది సూపర్ వైజర్లు, ఒక నోడల్ అధికారి పాల్గొననున్నారని తెలిపారు. జిల్లాలోని 253 గ్రామాల్లో గణన కార్యక్రమాలు జరుగుతాయని, ఇంటింటికి వచ్చే సిబ్బందికి పశువులు ఇతర జంతువుల సమగ్ర సమాచారం అందించి తద్వారా పశుగణ రంగ అభివృద్ధిలో పథకాల రూపకల్పనకు సహకరించాలని ఆయన సూచించారు. సేకరించిన సమాచారం ఎప్పటికప్పుడు పశుగణన యాప్‌లో నిక్షిప్తం చేయబడుతుందని కలెక్టరన పేర్కొన్నారు. జిల్లాలో ఈ గణన కార్యక్రమం 25.10.2024 నుండి 28.10.2025వ తేది వరకు జరుగనున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమరస్వామి, సహాయ సంచాలకులు డా గోపాలకృష్ణ మూర్తి, వెంకన్న, పశు వైద్యులు డా.ప్రశాంత్,తిరుపతి పాల్గొన్నారు.

# మౌలికవసతుల కల్పనలో అధికారులు పర్యవేక్షణ చేపట్టాలి

### –జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

విద్యార్థులకు కావాల్సిన అదనపు గదులు, మౌలిక వసతుల కల్పనలో అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. నర్మెట మండలంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా మండలంలో కేజీబీవీ తరగతి గదులను, మోడల్ హైస్కూలన భోజనశాలను సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కేజీబీవీ విద్యార్థులకు కావాల్సిన అదనపు గదుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక వసతుల కల్పనలో అధికారులు పర్యవేక్షణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలని, విద్యార్థులు విద్యపై ఆసక్తి పెంపొందించుకొని ఇష్టంతో చదివి టెన్ జీపీఏ సాధించి జిల్లాను ప్రథమస్థానంలో నిలుపాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు సూచించారు. కావాల్సిన అదనపు వసతుల కొరకు ప్రతిపాదనలు అందించాలన్నారు. మోడల్‌స్కూల్లో వంటగదిని సందర్శించి ఆహార వస్తువులను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి, మీసేవ పెండింగ్ దరఖాస్తులను రిజిస్టర్ల ద్వారా పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ కింద అందించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి కె.రాము, మండల విద్యాశాఖ అధికారి ఐలయ్య, నర్మెట తహసీల్దార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు ప్రారంభం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త- సుబేదారి:

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జెఎన్ఎస్ స్టేడియంలో అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. డివైఎస్‌వో గుగులోతు అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించవచ్చు అని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలో, కళాశాలలో, క్రీడల్లో రాణించడం వల్ల లాభాలపై బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్‌ఖాన్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం వల్ల నాయకత్వం లక్షణాలు పెంపొందుతాయని, అలాగే స్నేహపూర్వక వాతావరణం క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ, డివైఎస్‌వో గుగులోతు అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 29వ తేది వరకు ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 19 జూనియర్ కళాశాలల



క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అందులో రేపు నిర్వహించబోయే క్రీడాంశాలు, కోకో, టైక్వాండో, బాక్సింగ్, చెస్, జిమ్నాస్టిక్స్, హాకి, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చరీ, ఫెన్సింగ్, అథ్లెటిక్స్ మొదలగు క్రీడలు జవహర్లాల్ నెహ్రూ స్టేడియం నందు నిర్వహించబడునని ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు, లేటెస్ట్, బోనఫైడ్, ఎస్ఎస్‌సి మెమో జిరాక్స్‌లపై తప్పనిసరిగా కాలేజ్ ప్రిన్సిపాల్ సంతకం చేయించుకొని ఉదయం 8గంటలకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ డిఐఈవో గోపాల్‌రావు, డాక్టర్ శ్రీధర్, వెంకటరెడ్డి, దస్రునాయక్, బరపాటి గోపి, సతీష్, ప్రభాకర్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

# మతోన్మాద విధానాలపై నిరంతరం పోరాటాలు చేయాలి

### సిపిఎం కేంద్ర, రాష్ట్ర, కమిటి సభ్యులు నాగయ్య, పి.సోమయ్య



గార్ల, అక్టోబర్25 ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గపు, పాసిస్టు మతోన్మాద విధానాలపై కమ్యూనిస్టు శ్రేణులు నిరంతరం ప్రజలతో సంబంధాలు కలిగి పోరాటాలు చేయాలని సిపిఎం కేంద్రకమిటి సభ్యులు జి.నాగయ్య, రాష్ట్రకమిటి సభ్యులు పి.సోమయ్య,లు అన్నారు. శుక్రవారం స్థానిక వర్తకసంఘ భవన్‌లో నిర్వహించిన సిపిఎం 9వ మహసభలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ సంస్థల హక్కులను హరిస్తు అనేకచట్టాలను మారుస్తు క్రిమినల్‌చట్టాలను తీసుకొచ్చి రాజ్యాంగాన్నే మార్చాలని ప్రయత్నాలు సాగిస్తున్నట్లు వారు ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్షాల ఒత్తిడితో ఉపాధహమీ, ఆహారభద్రత, పోడుసాగు, సమాచార హక్కు చట్టాలు వచ్చాయని తెలిపారు. పదేండ్లపాటు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉండి ప్రజలకు ప్రయోజనం కలిగించే పాలన సాగించని బిఆర్ఎస్ పార్టీకి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసే హక్కులేదని స్పష్టం చేశారు. ఆచరణ, అమలుకు సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టి ఇందిరమ్మ ఇండ్లు, 4వేల పెన్షన్, ఉద్యోగాలు, రైతుబంధు, తదితర హామీలు అమలు చేయకపోతే పోరాటాలు సాగిస్తామని హెచ్చరించారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలపై జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తొలుత సీతారాంఏచూరి, పుచ్చలపల్లి సుందరయ్య, బద్దాదేవ్ భట్టాచార్య, మల్లుస్వరాజ్యం, దేవులపల్లి యాకయ్య, గుగులోత్ ధర్మా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లానాయకులు శెట్టివెంకన్న, ఆకులరాజు, అలవాల వీరన్న, కందునూరి కవిత, హూళ్య హరినాయక్, అశోక్, ఉపేందర్, సైదులు, మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సినియర్ నాయకులు జవ్వాజి నరసింహారావు, కందునూరి ఈశ్వరలింగం, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, గడ్డిపాటి రాజారావు, అలవాల సత్యవతి, ఇమ్మడి గోవిందు, టివి రమణ, మండలకమిటి సభ్యులు, శాఖాకార్యదర్శులు, కార్యకర్తలు, తదితరులున్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్,ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.

వార్త
సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364